స్థాపితము 1926 రిజిష్టర్ నెం.-92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 163 * హైదరాబాదు 20—6—1963 గురువారము * 4 పేజీలు 7 నయాపైసలు

కుల ప్రాతిపదికపై వెనుకబడినతనం నిర్ధారణ

ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి నిర్ణయం

హైదరాబాదు, జూన్ 19:- వెనుకబడినతనాన్ని ఆర్థిక ప్రాతిపదికపై కాక కులప్రాతిపదికపై నే నిర్ధారించాలని నేడు ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రాంతంలోని వృత్తి కళాశాలల్లో 25 శాతం సీట్లు వెనుకబడిన తరగతులవారికి కేటాయించే విధానం కొనసాగుతుంది. రాష్ట్రమంతటా వైద్య కళాశాలల్లో 10 సీట్లు ఉంటాయి. తెలంగాణ వృత్తి కళాశాలల్లో 5 శాతం సీట్లు తెలంగాణకు ఉద్యోగరిత్యా వలసవచ్చిన వారి కోసం కేటాయిస్తారు. తిరిగి మంత్రిమండలిసమావేశం జూలై 7న జరుగుతుంది.

కిరాయికు మర్రీలు

రాణిగంజ్ వద్ద నల్లగుట్ట రోడ్‌లో ట్రాఫిక్ బ్యాలెన్స్ ప్రక్కన వున్న మర్రీలు పాదులకు, ఏజన్సీలకు మరియు ట్రాన్స్‌పోర్టులకు కిరాయికి కివ్వబడును. కలయువారు ప్రతి శుక్రవారం వచ్చినారి లేదా ఫోన్ నెం. 44146 ద్వారా కాని సంప్రదించగలరు.

శాంతికోసం కలసి పనిచేసి సర్వనాశనాన్ని నిరోధిద్దాం

క్లేమంగా భూమికి టెరెష్కోవా, బైకొవిస్కీల ఆగమనం

మాస్కో, జూన్ 19

గత శుక్రవారం నుండి అంతరిక్షంలో భూ పరిభ్రమణం చేస్తున్న కర్నల్ బైకొవిస్కీ, గత ఆదివారం నుండి అంతరిక్ష యాత్ర చేస్తున్న తొలిమహిళ వాలెంటీనా టెరిష్కోవాలు నేడు వేర ఇంతకుపూర్వం నిర్ణయించబడిన ప్రదేశంలోనే సురక్షితంగానిగి భూమికి చేరుకున్నారు.

కజక్‌స్థాన్‌లోని కరగాండాకు వాయవ్యంగా 640 కిలోమీటర్ల మారుమూల ప్రదేశంలో బైకొవిస్కీ ప్రయాణ తేదీనవ్వడోస్టాన్ ఉదయం 11 గంటల 6 నిమిషాలకు దిగింది అప్పటికి బైకొవిస్కీ భూమిచుట్టూ 82 సార్లు పరిభ్రమించాడు. ఆరవ నోస్టాన్‌లో 49 సార్లు భూ పరిభ్రమణం చేసిన వాలెంటీనా టెరిష్కోవా ఉదయం 11.20 లకు భూమికి చేరింది. ఈ మోరగాడు 820 కిలోమీటర్ల ఈశాన్యంగా ఉన్న ప్రదేశంలో దిగింది.

అంతరిక్ష యాత్రికులిరువురూ ఆరోగ్యంగానే ఉన్నారు.

కర్నల్ బైకోవిస్కీ అంతరిక్షములో 4 రోజుల 23 గంటల, 54 నిమిషాలున్నాడు. అంతకు పూర్వం నికొలయేవ్ మూడురోజుల 22 గంటల 22 నిమిషాలుండి సాధించిన రికార్డునీతడు అధిగమించాడు, వ్యోమగామి మహిళ టెరెష్కోవా 2 దినాల 22 గంటల 50 నిమిషాలు అంతరిక్షంలో ఉంది. నికొలయేవ్‌తో పాటు గత ఆగస్టులో అంతరిక్షయాత్ర చేసిన పావొవిచ్ కన్న 7 నిమిషాలు తక్కువ కాలం ఈమె అంతరిక్షంలో గడిపి ది. మొత్తం 48 భూపరిభ్రమణాల ద్వారా బైకొవిస్కీ 2175000 మైళ్ళు, టెరెష్కోవా 1240000 మైళ్ళు కోదవిలో తిరిగారు,

గత మాసంలో అంతరిక్షయాత్రి చేసిన అమెరికన్ మేజర్ కూపరు 94 గంటల 20 నిమిషాలు గడిపి 22 భూపరిభ్రమణాలు చేశాడు,

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని కృశ్చేవ్ క్లేమంగా రోదసీ యాత్రికులిద్దరూ తిరిగి వచ్చినట్లు స్పష్టంగా ప్రకటించాడు. ముందు టెరెష్కోవా, తరువాత బైకొవిస్కీలు భూమికి చేరారని తాను టెరెష్కోవాతో టెలిఫోన్‌పై మాట్లాడానని కూడా కృశ్చేవ్ తెలిపాడు.

ఇటలీలో ప్రభుత్వ నిర్మాణం

నిర్మాణ్ అల్‌డోమోరో విఫలత

రోమ్, జూన్ 19

తాము మధ్యేవర్గ నిర్మాణములో విఫలమయ్యామని నిర్మాణ్ అల్‌డోమోరో నిన్నటి ప్రకటించాడు. మంత్రి వర్గనిర్మాణానికి ఈతని ప్రయత్నము విఫలమవడంవల్ల ఇటలీలో రాజకీయ అస్థిరత్వం పెరిగిపోతున్నది. ప్రసిడెంట్ కెన్నెడీ ఇటలీలో ఇటలీకి వచ్చినప్పుడు వారికి సాదరంగా స్వాగతం చెప్పుటకు మంత్రిమండలి లేక పోవచ్చునని గూడా భావించడము జరుగుతున్నది.

ఆస్ట్రేలియా మోరో బైఫల్యం అనంతరం ఇటలీ ప్రతినిధుల చేంబరు అధ్యక్షుడు సినాన్ గియోవన్ లియోన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలిందిగా ఇటలీ అధ్యక్షుడు కోరాడుగాని ఆతను అంగీకరించలేదు

నార్వే, డెన్మార్క్, స్వీడన్లలో క్రుశ్చేవ్ పర్యటన

ఆస్లో, జూన్ 19

రష్యా ప్రధాని నికిటా క్రుశ్చేవ్ వచ్చే మే తొలి కాలంలో నార్వే, డెన్మార్క్, స్వీడన్ దేశాల్లో పర్యటించనున్నట్లు ఇక్కడ అధికారికంగా వెలువడింది

చెన్నయ్య ఉరితీత

సూర్యనారాయణమ్మ హత్య కేసు నిందితుడు

హైద్రాబాద్, జూన్ 19

సూర్యనారాయణమ్మ హత్య కేసు ముద్దాయి నూజీ క్రయింబాంచి నాడ్ కాన్‌స్టేబుల్ చెన్నయ్యను నేటి ఉదయం సికింద్రాబాదు జైలులో ఉరితీశారు. ఈ సమయములో 7వ నగర మేజిస్ట్రేట్ సోదరయ్యారు.

మరణశిక్షవిధించబడినచెన్నయ్యతమా పిటిషను రాష్ట్రపతికరఖాస్తు పెట్టుకున్నానుగాని అది నిరాకరింపబడింది.

జోర్హట్ జైలు నుండి ఐదుగురి పరారీ

జోర్హట్, జూన్ 19

ఆస్సాంలోని జోర్హట్ జిల్లా నుండి ఐదుగురు నేరస్తులు గత రాత్రి జోర్హట్ జైలునుండి తప్పించుకు పోయినట్లు అధికారికత్యా తెలిసింది.

వారు ఎలా పరారీ అయినదీ అర్థమవ్వక పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు, పరారీ అయిన వారిని తిరిగి నిర్బంధించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి.

అశోకుని శాసనం చెక్కబడిన రాతిగిన్నె

న్యూఢిల్లీ, జూన్ 19

అశోకుని శాసనాలు చెక్కబడ్డ రాతి స్తంభాలు రాతి ఫలకాలు యి తవరకు చాలాలభించాయి. అశోకుని శాసనంచెక్కబడిన రాతిగిన్నె ఒకటి ఇటీవల లభించింది. ఇది అపూర్వ ఘటన అనక తప్పదు.

ఈగిన్నె గాంధారి ప్రాంతానికి చెందింది. దీని వ్యాసం 20 సెంటీమీటర్లు ఖరోష్ఠి లిపిలో దీనిపై ఈ శాసనం చెక్కబడి వుంది. భారతదేశపు పురాతన వస్తుశాస్త్ర విభాగానికి చెందిన ఆధికారులకు ఈ గిన్నెపై చెక్కబడివున్న దాన్ని చదవగలిగారు. పశ్చిమ భారత దేశానికి చెందిన ప్రిన్స్ ఆఫ్ వేల్సు మ్యూజియం యిటీవల దీన్ని సంపాదించింది. పెషావరుజిల్లాలోని షహబాజ్‌ఘడీలో అశోకుని ఏడవ రాతి శాసనంలో చాలాభాగం ఈ గిన్నెపై చెక్కబడి వుంది. ఈ శాసనంలోని మొదటిభాగం (18 అక్షరాలు) దీనిపై కనిపించలేదు. ఈ గిన్నెమూతపై అది చెక్కబడి వుంచవచ్చును.

ప్రజలు ఆత్మ నిగ్రహాన్ని, మత సహనాన్ని, కృతజ్ఞతాభావాన్ని, శ్రద్ధాభక్తులను పెంపొందించుకోవాలని అశోకుడు ఈ శాసనంలో ఉద్ఘాటించాడు.

శ్రీ బాసిరెడ్డి స్థానే శ్రీ భానోజీరావు

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి బోర్డు అధ్యక్షత

హైద్రాబాదు, జూన్ 19

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి బోర్డు అధ్యక్షుడుగా శ్రీ పి. బాసిరెడ్డి స్థానే శ్రీ ఎ. భానోజీరావు [ఎం. ఎల్. సి.] నియమింపబడ్డారు.

అణ్వస్త్ర నిషేధానికై రాష్ట్రపతి ఉద్బోధ

కవెంట్రీ, జూన్ 19

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ అణ్వస్త్రాలను నిషేధించి శాంతినిర్మాణంలో ప్రపంచ రాజ్యాలు సహకారం నెరపవలసిందని నేడు ఇక్కడ తన గౌరవార్థం జరిగిన విందు సందర్భంగా ఉద్బోధించారు. అణ్వస్త్ర ప్రమాదాల్ని అగ్రరాజ్యాలు గుర్తెరిగాయనీ అందుకే ప్రయోగాలు నిషేధించేందుకు ఒప్పందానికై ప్రయత్నాలు సాగుతున్నాయనీ డా॥ రాధాకృష్ణ ప్రస్తావించారు. అణ్వస్త్రాలవల్ల మన శరీరాలకు రాబోయేతరం జనాభాకు సంభవించే రేడియేషన్ పరిణామాలను గురించి ఆయన పేర్కొనారు.

ఒకవేళ అణ్వస్త్రాలతో యుద్ధమే సంభవిస్తే దాని తర్వాత భైనా మిగిలి ఉన్న మానవజాతిని కాపాడేందుకు తాపుంతా కలిసి పనిచేయవలసి వస్తుందనీ అటువంటప్పుడు ఈనాడే సన్నిహితమైన మానవజాతి భవిష్యత్తును సుఖమయంగా నిర్మించడానికెందుకు కలియరాదనీ రాష్ట్రపతి ప్రశ్నించారు.

డా॥ రాధాకృష్ణ కవెంట్రీ మేయర్‌తోపాటు కెథెడ్రల్ కూడా నేడు సందర్శించారు.

ఒకప్పుడు తాను విద్యాభ్యాసం చేసిన ఆక్స్‌ఫోర్డ్ కాలేజీలో గత రాత్రి గడిపిన అనంతరం నేడు రాష్ట్రపతి కవెంట్రీ చేరారు.

డా॥ రాధాకృష్ణకు స్వాగత మిస్తూ ఇక్కడి ఇద్దరు భారతీయ బాలలు తమ ఇళ్లలో స్వయంగా తయారు చేసిన పూలమాలలు ఆయనగళసీమలో అలంకరించారు.

మధ్యాహ్నం కవెంట్రీ కౌన్సిల్ వారు కావించిన విందును రాష్ట్రపతి స్వీకరించారు. అనంతరం ఆయనషేక్స్‌పియర్ జన్మస్థలమైన స్ట్రాట్‌ఫోర్డ్-ఆన్- అవాన్‌కు వెళ్లారు. డంకన్ శాన్స్ దంపతులిచ్చిన విందు ఆరగించి రాయల్ షేక్స్‌పియరియన్ థియేటర్‌లో జూలియస్ సీజర్ నాటక ప్రదర్శనను తిలకించారు. రాత్రికి ఆయన తన ప్రత్యేక రైలులోనే విడ్రమించారు. రేపాయన లండన్‌కు తిరిగివెళ్తారు.

శ్రీ చ్యవన్‌తో టి. టి. కె. మంతనాలు

బొంబాయి, జూన్ 19

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక రక్షణ వ్యవహారాల సమన్వయ శాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇక్కడ మీడియా తిరుగుబాటుకు కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్‌కు నేడు రెండు గంటలసేపు చర్చలు జరిపారు.

తాము తమతమ శాఖలకు చెందిన పరస్పర విషయాలు చర్చించుకున్నామని విలేఖరులతో శ్రీ టి. టి. కె. అన్నారు. తాను విదేశాలనుండి తిరిగి వచ్చిన పిమ్మట శ్రీ చ్యవన్ నిక్కచ్చిగా చెప్పారనీ తాము చర్చించుకోవలసిన విషయాలు కొన్ని మిగిలి ఉన్నాయనీ శ్రీ టి. టి. కె. ప్రస్తావించారు.

తాము కేంద్రమంత్రిమండలి పునర్నిర్మాణాన్ని గురించి ఏమీ మాట్లాడుకోలేదని ఒక ప్రశ్నకు శ్రీ కృష్ణమాచారి జవాబు ఇచ్చారు. అటువంటి చర్చలకు శ్రీ నెహ్రూ తనను పంపించలేదన్నారు.

రక్షణమంత్రి శ్రీ చ్యవన్ కూడా ఉత్సాహంగా కనిపించారు. ఆయన వైద్యకవ్వి శ్రీ టి. టి. కె. కు వీడ్కోలుని చ్చారు. విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ చ్యవన్ "నా ఆరోగ్యం బాగానేఉన్నదని తెలియ పరచండి" అన్నారు. ఆయన వచ్చే వారంలో ఢిల్లీకి వెళ్తారు.

ఏపాల్గాంకు శ్రీ నెహ్రూ ప్రయాణం

శ్రీనగర్, జూన్ 19

దర్శనీయ ప్రకృతి సౌందర్యంతో విరాజిల్లే విచ్చారు లోయలోనిపహల్‌గాం కు నేడు ఏకాంతి నిమిత్తం శ్రీ జవహర్లాల్ నెహ్రూ వెళ్లారు.

సహకార పద్ధతిన ప్రాసెసింగు యూనిట్లు

సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమ ప్రాంతాలలో

న్యూఢిల్లీ, జూన్ 19

వ్యవసాయ పంట ప్రాసెసింగ్ విషయంలో సహకార పద్ధతికి ప్రాముఖ్యమున్నందున, సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమ ప్రాంతాలలో ప్రాసెసింగ్ యూనిట్లు సహకార పద్ధతిన యేర్పరిచేట్లు ప్రోత్సహించటానికి ప్రత్యేకంగా కృషిచేయాలని రాష్ట్రప్రభుత్వాలను కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రిత్వశాఖ కోరింది.

సహకార పద్ధతిన ప్రాసెసింగ్‌ను నిర్వహించటానికి, యితర సహకార క్రియా కలాపాలకుగల సంబంధాన్ని వివరించటం గూడా ఈ సందర్భంతో జరిగింది. సహకార సంస్థలచే ప్రాసెసింగ్ నిర్వహించబడినపుడు మాత్రమే సహకార మార్కెటింగ్ గూడా సమర్థంగా పనిచేయగలదని గూడా సూచించారు. బాగా యేర్పాటైన సహకార ప్రాసెసింగ్ యూనిట్లు సహకార పరపతి సంఘాలు యిచ్చే అప్పులు తిరిగి పొందటంలో అమోఘంగా పనిచేయగలవు, సహకార పద్ధతిన ప్రాసెసింగు యూనిట్లు ఎక్కువగా యేర్పాటైనపుడు వ్యవసాయోత్పత్తికి సహకార పద్ధతిన కావలసిన అప్పులుగూడా విరివిగా లభించటానికి అదువల్ల వీలౌతుంది. సహకార పారిశ్రామికదారుల సంస్థల అభివృద్ధికి గూడా యిది దోహదకారి కాగలదు.

లావోస్ వైపు చైనా సేనల ప్రయాణం

థాయిలాండ్ ఉపప్రధాని జనరల్ కిట్టికారను వెల్లడి

బాంకాక్, జూన్ 19

చైనా కమ్యూనిస్టు సేనాదళాలు మూడు ఉత్తరలావోస్‌లోని ఫాంగ్‌సాలే నగరం సమీపంగా వచ్చాయి. లావోస్ వైపు వెళ్ళినట్లు థాయిలాండ్ డిప్యూటీ ప్రధాని రక్షణ మంత్రి అగు జనరల్ థానం కిట్టికారన్ నేడు ప్రకటించాడు.

ఆయన నేడు విలేఖరులతో మాట్లాడుతూ కమ్యూనిస్టు చైనా సేనాదళాలు పాథెట్ లావోదళాలకు సాదరంగా నిలిచేందుకు లావోస్‌లో ప్రవేశించడానికి వెళ్ళి ఉండవచ్చునన్నాడు. ఈ విషయంలో థాయిలాండ్ ఏమీ చేయలేదు. పరిస్థితులు ఆందోళనాత్మకంగా ఉన్నందున అవాంతర పరిస్థితిలో దేశరక్షణకై మా సేనల్ని మేము ఆయత్తం చేసుకోగలం అని కూడా ఆయన అన్నాడు.

లావోస్‌లోని జార్స్ మైదానంలో యుద్ధం ఇంకా సాగుతున్నదనీ వార్తలు తెలుస్తున్నాయి. తటస్థపక్ష ప్రతినిధి పరిశీలిస్తున్నాయి.

దక్షిణాఫ్రికా బహిష్కరణకు గడువుపెట్టు

అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ సమావేశం నుండి ఆఫ్రికా దేశాలవారి స్వదేశ ప్రయాణం

జెనీవా, జూన్ 19

ఐక్యరాజ్యసమితి నుండి దక్షిణాఫ్రికాను బహిష్కరించాలని కోరుతున్న 32 ఆఫ్రికా స్వతంత్రదేశాల ప్రతినిధులు 109 రాజ్యాల అంతర్జాతీయ కార్మికవ్యవస్థ సమావేశాన్ని బాయికాట్ చేయడమేకాక రేపు తమ దేశాలకు తిరిగి వెళ్ళిపోతున్నారు.

ఆఫ్రికా దేశాల ప్రతినిధులు ప్రత్యేక సమావేశంలో ఈ నిర్ణయము తైకొనబడినట్లు యు.ఎన్. ప్రతినిధివర్గ నలహాదారు నేడు వెల్లడించాడు.

అంతర్జాతీయ కార్మిక వ్యవస్థసమావేశంలో దక్షిణాఫ్రికా కూడా అసమతింపబడకుండుకు నిరసనగా అన్యజనపరవికి వైతీరియా ప్రతినిధిలాజీనామా చేయడం తరువాత నిన్న ఫ్రిదరి నెలనులో దక్షిణాఫ్రికా ప్రతినిధిమాట్లాడుతున్న సమయానికి ఆఫ్రికా దేశాల వారు సమ్మె సూటమి దేశాలవారు. అరబ్ దేశాల వారు, ఇజ్రాయిల్ ప్రతినిధి వారు లేచి ఆగుపడం సాధకులేకిగి నదే.

దక్షిణాఫ్రికా వ్యవహారంలో ఇటువంటి విధానాన్నే తదితర అంతర్జాతీయ సమావేశాల్లోనూ ఐక్యరాజ్యసమితి సమావేశంలోనూ కూడా అనుసరించడానికే ఆఫ్రికా దేశాలు నిర్ణయించుకున్నాయి. ఆఫ్రికా దేశాల కార్మికమంత్రులు వచ్చే జులైలో అల్జీర్సులో సమావేశమౌతారు- సమితి భద్రతమండలి సూత్రం ప్రకారం దక్షిణాఫ్రికాను బహిష్కరించవలసిందిగా సమితిని కోరాలిందిగా వారు తమ విజ్ఞప్తిగా మంత్రులకు సూచిస్తారని తెలుస్తున్నది. (ఇక్కడ అంశాలను పరిశీలించి రేపు భద్రతామండలి సిఫారసుపై బహిష్కరించాలని ఆ సూత్రంలో ఉంది.) ఐ. ఎల్. ఓ. కార్యాలయానికి తెలుపకుండానే ఆఫ్రికా దేశాలవారు రేపు వెళ్ళిపోతారట కాగా సమావేశ నిర్ణయాలకు అనుగుణమైన యూపింట రెండు వంతుల మెజార్టీ అసాధ్యం కాగలదు.

చిట్యాలపద్ద లారీకి ఘోర అగ్ని ప్రమాదం:

రు. లక్షన్నర ఖరీదుచేసే 120 బైర్లు భస్మం

నల్లగొండ, జూన్ 19

150 మైళ్ళదూరం బైర్లనుసేకరించి ఒకలారీ హైద్రాబాదు నుంచి విజయవాడ వెళ్ళుచుండగా చిట్యాల గ్రామం వద్ద అగ్నిప్రమాదానికిగురై పూర్తిగా భస్మీభూతం అయింది.

బాధితి సుమారు 10 గంటల సమయంలో చిట్యాల గ్రామానికి ఆ లారీ వచ్చినది. డ్రైవరు లారీని ఆపి నిద్రించడానికి ఉపక్రమించిన సమయము లోనే లారీనుంచి అగ్ని జ్వాలలు పైకి రావడం జరిగిందని చిట్యాలవారు చెప్పారు. మంటలు మొదలు కాగానే లారీ తన తాలూకుగా బ్లేడ్లు అయి పగిలిపోయిన గుడిచెలలో గొరపడగా గుడి పెలు పూర్తిగా ధ్వంసము అయినవి. ఫైర్ ఇంజను సకాలంలో వచ్చినట్లయితే కనీసము లారీ ఒక్కటైనా మిగలేదని లారీ డ్రైవరు మా విలేఖరితో అన్నారు.

స్వర్ణకారుల బాలలకు ఫీసు మినహాయింపు: రాష్ట్రప్రభుత్వం నిర్ణయం

హైద్రాబాదు, జూన్ 19

బంగారు కంట్రోలు ఉత్పత్తి ఫలితముగా ఉద్యోగ కృషి కోల్పోయిన స్వర్ణకారుల బాలలకు పదవ తరగతి వరకు పాఠశాలలలో ఫీసులు చెల్లింపు మినహాయించడానికి రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించింది.

రాష్ట్ర మంత్రివర్గము నేడిక్కడ సమావేశమై ఈ నిర్ణయం తైకొన్నది.

ఏకులానికి చెందిన వారైనా సరే, స్వర్ణకార వృత్తిగల వారందరి బాలలకు ఈ ఫీసు మినహాయింపు సౌకర్యం వర్తిస్తుంది.

అయితే సంవత్సర ఆదాయము 1800 రూపాయలకు మించని వారికే ఈ సౌలభ్యము పరిమితమైనది.

ఆయన వెంట కాశ్మీరు ప్రధాని బక్షీ గులాంమహ్మద్, ఉన్నారు. ప్రస్తుతం కాశ్మీరులోనే ఉన్న కుమారి శ్రీమతి ఇందిరా గాంధి ఈ సాయంత్రం పహల్గాము చేరతారు. శ్రీ నెహ్రూ అక్కడ జూన్ 28 వరకు ఉండవచ్చు.

నీగ్రోలచే వాషింగ్టన్ వీధుల్లో అమెరికన్ సైనికుని హత్య

వాషింగ్టన్, జూన్ 19

కొంతమంది నీగ్రోల గుంపు నేడు ఒక యువ అమెరికన్ సైనికునికొట్టి చంపింది. చనిపోయిన వ్యక్తి పేర్డ్ టెనర్ అను 19 సంవత్సరాల యువకుడు. ఇద్దరితోకలసి ఆతడు ఒక కారులో వెళ్తుండగా ఇద్దరు నీగ్రో బాలికలతోపాటు 7 నీగ్రోలు మరో కారులో వచ్చి అపారు. అమెరికన్ సైనికుడు ప్రయాణం చేస్తున్న కారులో ఉన్న రేడియో చాలా బిగ్గరగా వినిపిస్తున్నదని వారు ఫిర్యాదు చేశారట.

నీగ్రోలు టెనర్‌పై కలియబడి వస్తువులతో బాదారనీ ఆ దెబ్బలతాళలేక మరణించాడనీ పోలీసులు తెలిపారు.

వద్దు బాబోయ్!

చదువుకునేందుకు డబ్బులేక సక్కింజి అమ్మాయికి (గిరిజ) ట్యూషన్‌లు చెబుదుంటే, ఆమె మేనమామ (చెలంగి) సన్నాయింపికో అల్లుణ్ణి చేస్తానంటావేమిటి? వద్దు బాబోయ్-ఇలాంటి వ్యవహారాలు నాకు వద్దు!!

అనురాగంలో

—హరి

[హరనాథ్]

(చివర పేజీలో కూడా చూడండి)

1964 సంవత్సర భారతీయ నావిక పంచాంగం

న్యూఢిల్లీ, జూన్ 19

భారతదేశపు వాతావరణశాఖ తాలూకు నావికా సంబంధ పంచాంగ విభాగం 1964వ సంవత్సరానికిగాను నావికా సంబంధమైన పంచాంగాన్ని ప్రచురించింది.

ఇంతకుముందు ప్రచురించబడిన పంచాంగాలలో వలెనే దీనిలోగూడా, ముందుగా గుణించి సూర్యుడు, చంద్రుడు, గ్రహాలు, నక్షత్రాలస్థానాలు నిర్ణయించటమైంది. అంతేగాక గ్రహణాలు, గ్రహకూటములు మొదలైన సమాచారం గూడా దీనిలో ఇచ్చారు. భారతదేశంలో కొన్ని పట్టణాలలోను వేర్వేరు అక్షాంశాలపైన సూర్యోదయం, సూర్యాస్తమయం చంద్రోదయం చంద్రాస్తమయం కాలాలు మొదలయిన సమాచారం గూడా దీనిలోవుంది.

ఈ పంచాంగంలో యిదివరకు కన్న అధికంగా భారతదేశంలోని పట్టణాలు, విదేశాలలోని పట్టణాలకు అక్షాంశాలు, రేఖాంశ వృత్తాలను సూచించారు. ఈ పంచాంగంలోని వివరణ భాగాన్ని రివైజ్ చేశారు.

ప్రత్యేకంగా పేర్కొన్న 68 నక్షత్రాలు ప్రత్యేకంగా ఎన్నుకున్న 10 రోజులలో వుండేస్థానాలు, ముఖ్యమైన 46 నక్షత్రాల తాలూకు రేఖాంశావృత్తాలు, అక్షాంశాలు, సవివరంగా గ్రహణాలకు సంబంధించిన సమాచారం- ఈ పంచాంగంలోని ప్రత్యేక విషయాలలో యివి కొన్ని.

ఈ భారతీయ నావికా పంచాంగములో నిధులు, నక్షత్రాలు మొదలైనవి, భారతదేశంలో వేర్వేరు భాగాలలో ప్రదాన పండుగల తేదీలు, తదితర సమాచారం గూడా వుంది.

ఖగోళ శాస్త్రాన్ని పఠిస్తున్న విద్యార్థులకు, పరిశోధనలు నిర్వహిస్తున్న వారికి ఈ పంచాంగం ఉపయోగపడుతుంది. నావికులకు, యువ ఖగోళ శాస్త్రజ్ఞులకు యిది ప్రత్యేకంగా వుద్దేశించబడింది. భారతీయ పంచాంగాన్ని తయారుచేసే వారికి యిదితప్పనిసరిగా అవసరమౌతుంది-

1964 సంవత్సరపు ఈ భారతీయ నావికా పంచాంగాన్ని మేనేజర్ ఆఫ్ పబ్లికేషన్స్, సివిల్ లైన్స్, ఢిల్లీ-6, ప్రచురించారు.

....—

చైనా అనుసరిస్తున్న విధానం

యు. ఎస్. విదేశాంగ ప్రతినిధి వ్యాఖ్య

వాషింగ్టన్, జూన్ 19

పెద్దపెట్టున దాడికి ఎత్తు వేయకుండా ముందుకు అక్కడక్కడా కొచ్చుకొని రావడంలాంటి చర్యల కమ్యూనిస్టు చైనా అవలంబిస్తున్నదని స్టేట్ డిపార్టుమెంట్ ప్రతినిధి రిచర్డ్ ఫిలిప్స్ అన్నారు. సిద్ధాంత రీత్యానే ప్రచారం చేసుకోవడంతో సంతృప్తిపడక అవసరమైన తన ప్రయోజనాల సాధించుకోవడానికి చైనా దురాక్రమణను గూడా జరుపగలదని వ్యాఖ్యానించారు. చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటి సోవియట్ కేంద్ర కమిటీకి వ్రాసిన లేఖలో మాస్కో యొక్క శాంతియుత సహజీవన విధానాన్ని వ్యతిరేకించిందని సూచించారు వీరు.

....—

ముసాపేట ఉన్నత పాఠశాల విద్యా కమిటీ సమావేశం

(గోలకొండ పత్రిక విలేఖరి)

మహబూబ్‌నగర్, జూన్ 19

మహబూబ్‌నగర్‌లోని ముసాపేట జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాల విద్యా కమిటీ సమావేశం ప్రధానోపాధ్యాయులు శ్రీ జ్ఞానేశ్వర రావుఅధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు ఈ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థము రెండు గదులు కట్టుటకు ఆజ్ఞ ఇచ్చారు. అధ్యక్షులు తెలిపిన ప్రకారం విద్యా కమిటీ తమ ఆమోదం తెలుపుతూ అగ్రిమెంటు వ్రాసిఇచ్చారు.

ఈ పాఠశాలను ఇంగ్లీషు మీడియం పాఠశాలగా మార్చుటకు ప్రయత్నిస్తే బాగుంటుందని అధ్యక్షులు సలహా ఇవ్వగా, విద్యాకమిటి సభ్యులు సంపూర్ణ సహకారం ఇవ్వగలరని హామీ ఇచ్చారు.



శోభకృత్ సం॥ జ్యేష్ఠ బ॥ చతుర్దశి
రా 8-9 రోహిణి రా 8-21
ప వ 1-7 మొ: 2-34 వరకు
రా వ 1-28 మొ: 2-56 వరకు
(శాలివాహన శకము: 30-3-1885)
20-6-1963 గురు వారము

"ధరణివల్లభ చిత్త మధ్యాత్మ మనఁగఁ బరఁగుఁ జేతయితవ్యంబు భావితాత్ములైన మహనీయు లధిభూతమండ్రు బ్రహ్మ మంచితాధి దైవతమను నాగమములు."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20 జూన్ 1963

గురు వారము

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం

—(o)—

పాకిస్తాన్‌లో సైనిక నియంతల నియంతృత్వము క్రింద ప్రజాస్వామ్యానికి పట్టిన దుర్గతిని గురించి తెలుసుకొనడానికి అక్కడి శాసనసభ్యులు గావించిన యిటీవలి ప్రసంగాలను జాగ్రత్తగా పరిశీలించినచో సరిపోగలదు. పాకిస్తాన్ జాతీయ శాసనసభలో గడచిన కొద్ది మాసాలనుండి వ్యక్తిగతముగా అయూబ్ ఖాన్ మీద, ఫీల్డు మార్షల్ సైనిక పరిపాలనమీద. మార్షల్‌లా మీద తీవ్రమైన విమర్శలు వినబడుచున్నవి. పాకిస్తాన్ జాతీయ శాసన సభలో గందరగోళము జరిగినట్లు గూడ యిటీవల పత్రికలలో వార్తలు ప్రకటితమైనవి. తూర్పు పాకిస్తానీ శాసన సభ్యుడు మిస్టర్ రమీజుద్దీన్ రెండురోజుల క్రిందట పాకిస్తాన్ జాతీయ శాసనసభలో మాట్లాడుచు అధ్యక్షుడు ఫీల్డు మార్షల్ అయూబ్ ఖాన్‌ను, అతని సైనిక పరిపాలనను చాలా ఘాటుగా విమర్శించినాడు. తూర్పు పాకిస్తాన్ ప్రతినిధిగా మిస్టర్ రమీజుద్దీన్ విమర్శనలు చేసినప్పటికిని ఆయన ప్రసంగములో నియంతృత్వము క్రింద అణగారిపోవుచున్న పాకిస్తాన్ ప్రజలందరి గోడు ప్రతిధ్వనించిన దని చెప్పవచ్చును

రాజకీయ, ఆర్థిక, మానవ స్వత్వాలను, హక్కులను తిరిగి సాధించుకొనునంతవరకు తూర్పుపాకిస్తాన్ విముక్తి సమరాన్ని కొనసాగించగలదని మిస్టర్ రమీజుద్దీన్ పాకిస్తాన్ జాతీయ శాసనసభలో అధ్యక్షుడు అయూబుఖాన్‌ను హెచ్చరించినాడు. మిస్టర్ రమీజుద్దీన్ హెచ్చరికలోని "విముక్తి సమరాన్ని", ఆయన ప్రత్యేకించి తూర్పు పాకిస్తాన్‌ను గురించే నొక్కి చెప్పిన పద్ధతిని మనము జాగ్రత్తగా గమనించవలసియున్నది. మార్షల్‌లా ప్రభుత్వము క్రింద తాము రాజకీయ ఆర్థిక, మానవ హక్కులను పూర్తిగా కోల్పోయినామనియు, అయూబు ఖాన్ పరిపాలనక్రింద తాముబానిసగా మార్చబడినామనియు తూర్పు పాకిస్తాన్ ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని మిస్టర్ రమీజుద్దీన్ ప్రకటనలో స్పష్టము చేయబడినది. పశ్చిమ పాకిస్తానీయులచేత నిండి ఉన్న ఉన్నత అధికార వర్గము తూర్పుపాకిస్తాన్ అభివృద్ధిని కుంటుపరచుచున్నదని విచ్ఛిన్నము చేయుచున్నదని, ఉన్నత అధికారవర్గము యొక్క యీ పక్షపాత విధానము తూర్పుపాకిస్తాన్ విడిపోవడానికి, వేరు కావడానికి కారణముగా పరిణమించగలదని మిస్టర్ రమీజుద్దీన్ హెచ్చరించినాడు. తూర్పు పాకిస్తాన్ కష్టనిష్ఠురాలనే గాక మొత్తము మీద పాకిస్తాన్ పరిపాలనను పట్టుకొని పీడించుచున్న రుగ్మతలనుగూడ మిస్టర్ రమీజుద్దీన్ ప్రసంగము వెలుగులోనికి తెచ్చినది. మిస్టర్ రమీజుద్దీన్ పాకిస్తాన్ జాతీయశాసన సభలో కావించిన ప్రసంగమునందు పాకిస్తాన్ పాలకుల ప్రత్యేకించి ఫీల్డుమార్షల్ అయూబుఖాన్ గారి అవినీతి, బంధుప్రీతి, లంచగొండితనము తీవ్రముగా ఖండించబడినవి; పేరుపెట్టిచెప్పకపోయినప్పటికిని అయూబుఖాన్ తనకొడుకుపేర స్థాపించిన పరిశ్రమలను దృష్టియందుంచుకొనే "బంధుప్రీతి" ని గురించి విమర్శ చేయబడినదని అందరును గ్రహించగలరు.

ఫీల్డు మార్షల్ అయూబుఖాన్ సైనిక పరిపాలన క్రింద పాకిస్తాన్ ప్రజల పరిస్థితి యెంత ఘోరముగా, యెంత దుర్భరముగా తయారగుచున్నదో మిస్టర్ రమీజుద్దీన్ ప్రసంగము వలన స్పష్టమగుచున్నది. పాకిస్తాన్ పాలకుల తుపాకులకు, బాయొనెట్లకు భయపడి ప్రజలు నోరువిప్పలేకపోతున్నారు. పాకిస్తాన్ ప్రజల బాధలను కష్టాలను, అసంతృప్తిని, పరిపాలకుల దుష్టవిధానాలను యెంతో ధైర్యముతో బయటపెట్టగలిగినందు మిస్టర్ రమీజుద్దీన్‌ను అభినందించవలసి యున్నది. పాకిస్తాన్‌లో రాజకీయాల పరిస్థితి యిటులుండగా మరొకవైపున సున్నీ, షియాల మతకలహాలు ప్రజ్వరిల్లుతున్నవి. దేశములోని సమస్యలను పరిష్కరించలేక ప్రజల అసంతృప్తిని దూరము చేయలేక ఆంతరంగిక క్లిష్ట పరిస్థితుల నుండి ప్రజలదృష్టిని మరల్చడానికి కాశ్మీర్ సమస్యను రెచ్చగొట్టడము పాకిస్తాన్ పాలకులకు అలవాటైపోయినది. కాని యీ పన్నాగము యిక ఫలించనిరోజులు కొద్ది కాలములోనే పాకిస్తాన్‌లో రాగలవని చెప్పుటకు తగిన సూచనలు కనిపించుచున్నవి.

—

18 బ్లాకులలో సాంద్ర వ్యవసాయ పథకం విస్తరణ

మహబూబ్‌నగర్, జూన్ 19

మహబూబ్‌నగరు జిల్లాలోని 18 బ్లాకులకు సాంద్ర వ్యవసాయపథకము విస్తరించబడనున్నది. ఈ పథకాన్ని అమలు పరచడానికిగాను ఈ క్రింది బ్లాకులు ఎన్నుకోబడ్డాయి.

మహబూబ్‌నగర్, మద్దూర్, మదనాపూర్, అడ్డాకుల, ఆత్మకూరు, అమరగిరి, కల్వకుర్తి, కొల్లాపూరు, కొడంగల్, కొండదుర్గ, ధన్వాడా, దేవరకద్ర, వనపర్తి, బిజినాపల్లి, రేవల్లి, జడ్‌చర్ల, షాద్‌నగర్, సత్తాపూర్.

—

అడ్డాకుల సమితిలోని ఉపాధ్యాయుల కడగండ్లు

(గోలకొండ పత్రిక విలేఖరి)

మహబూబ్‌నగరు, జూన్ 19

అడ్డాకుల సమితి క్రింద ఉన్న గ్రామాలలో జేరుకు మరియు ప్లానింగు పాఠశాలల ఉపాధ్యాయులకు కనీసము మూడు మాసములనుండి జీతములు లేక మలమలమాడి పోతున్నారు. ఇకనైన ప్రభుత్వము వెంటనే ఉపాధ్యాయులకు సక్రమముగా జీతాలు అందే ఏర్పాటు చేయడము ముఖ్యం. అంతేకాకుండా ఈ సమితి గ్రామాలలో ఉన్న పాఠశాలలకు సాదరు పేర ఇప్పటికే డబ్బు ఇంతవరకు ఉపాధ్యాయులకు అందలేదని తెలుస్తున్నది.

ఎమ్.ఏ; ఎమ్.ఎస్సీ పరీక్షా ఫలితాలు

హైద్రాబాదు, జూన్ 19

1963 మార్చి నెలలో జరిగిన ఉస్మానియా ఎమ్. ఏ. ఎకనామిక్స్ సోషియాలాజీ హిస్టరీ, సంస్కృతం, పొలిటికల్ సైన్స్ (ప్రీవియస్, ఫైనల్); ఎమ్.ఏ. లెక్కలు (ప్రీవియస్); ఎమ్.ఎస్.సి. లెక్కలు (ప్రీవియస్, ఫైనల్) ఎమ్.ఎ; ఎం.ఎస్సీ స్టాటిస్టిక్స్ (ప్రీవియస్; ఫైనల్); ఎమ్.ఎస్.సి. బాటనీ జువాలాజీ, జియాలాజీ (ప్రీవియస్ ఫైనల్) పరీక్షా ఫలితాలు:

ఉత్తీర్ణులయిన అభ్యర్థుల జాబితా

ఎమ్.ఏ. (ప్రీవియస్):

ఎకనామిక్స్

ఉత్తీర్ణులయిన అభ్యర్థుల నెంబర్లు: 45 48 49 50 52 54 55 56 58 61 62 63 65 67 68 69 71 72 74 75 76 78 79 81 82 88 91 92 93 94 96 97 100 103 113 114 116 117 120 122.

ఎమ్.ఏ. (ఫైనల్)-ఎకనామిక్స్

ద్వితీయ శ్రేణి నెంబర్లు: 575 576 580 583 585 586 589 590 602 603 605 609 610 612 618.

తృతీయశ్రేణి: 577 578 579 581 582 584 587 588 591 592 593 594 596 597 598 599 600 601 604 606 607 608 611 613 614 615 617 619 620.

ఎమ్.ఏ. (ప్రీవియస్)-సోషియాలాజీ

ఉత్తీర్ణులయిన అభ్యర్థుల నెంబర్లు: 440 441 442 443 444 445 446 447 450 451 453 455 456 457 458.

ఎమ్.ఏ. (ఫైనల్)

సోషియాలాజీ

ద్వితీయ శ్రేణి నెంబర్లు: 781 787 792 795 800.

తృతీయ శ్రేణి నెంబర్లు: 782 783 784 785 786 788 789 790 793 794 796 797 798 799 801 802 803 804 805 806.

ఎమ్.ఏ. (ప్రీవియస్)-హిందీ

ఉత్తీర్ణులయిన అభ్యర్థుల నెంబర్లు: 136 137 138 139 141 142 143 144 145 146 147 148 149 150 151 152 153 154 155 156 157 158 159 160 162 163 164 165 166 167 168 169 170 171 172 173 174 177 178 180 181.

ఎమ్.ఏ. (ఫైనల్)-హిందీ

ప్రథమ శ్రేణి మెరిట్ ప్రకారము నెంబర్లు: 653 636 643 626 660 642 635.

ద్వితీయశ్రేణి: 627 628 629 630 632 633 634 638 639 640 641 644 645 647 648 650 654 656 659 662 663 665 670.

తృతీయశ్రేణి: 637 646 651 652 655 657 658 661 664 666 667 669.

ఎమ్.ఏ. (ప్రీవియస్)-సంస్కృతం

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు: 432 434 436 439.

ఎమ్.ఏ. (ఫైనల్)- సంస్కృతం

776 680 నెంబర్లుగల అభ్యర్థులు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

777 నెంబరుగల అభ్యర్థి తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యాడు.

ఎమ్.ఏ. (ప్రీవియస్)

పొలిటికల్ సైన్సు

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు: 307 308 309 310 311 313 314 315 316 318 319 821 323 324 325 326 327 328 329 331 333 336 341 342 344 345 346 347 351 355 356 358 361 362 363 364.

ఎమ్.ఏ. (ఫైనల్)-

పొలిటికల్ సైన్సు

764 నెంబరు అభ్యర్థి శ్రీ ఎస్. మోహన్ రెడ్డి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

ద్వితీయ శ్రేణి: 753 756 758 760 766.

తృతీయ శ్రేణి: 754 755 757 759 762 763 765 767 769 772 773 774 775.

ఎమ్. ఏ. (ప్రీవియస్)-లెక్కలు

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు: 239 240 242 244 245 247 248 258 262 263.

ఎమ్.ఎస్సీ (ప్రీవియస్)-లెక్కలు

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు: 98 99 101 108 116 118 119 121.

ఎమ్.ఎస్సీ (ఫైనల్)-లెక్కలు

ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల నెంబర్లు: 267 270 272.

తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల నెంబర్లు: 268 271 273.

ఎమ్.ఏ. (ప్రీవియస్)-

స్టాటిస్టిక్స్

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు: 459 460 462 463 464 466 468 469 472 474.

ఎం.ఎస్సీ. [ప్రీవియస్]

స్టాటిస్టిక్స్

ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు: 160 161 164 166 168.

ఎమ్.ఏ. (ఫైనల్)-స్టాటిస్టిక్స్

808 810 నెంబర్లుగల అభ్యర్థులు తృతీయశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

ఎమ్.ఎస్సీ (ఫైనల్)

స్టాటిస్టిక్స్

ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల నెంబర్లు: 275 276 277 280.

274 నెంబరుగల అభ్యర్థి తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

ఎమ్.ఎస్సి [ప్రీవియస్]- బాటనీ

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు: 7 10 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38.

ఎమ్. ఎస్సీ. (ఫైనల్)—బాటనీ

ప్రథమ శ్రేణిలో మెరిట్ ప్రకారం ఉత్తీర్ణులయిన అభ్యర్థుల నెంబర్లు: 214 204 223 212 202 208 221 203 207 219 220 222.

ద్వితీయ శ్రేణి: 205 206 209 213 215 216 217 218.

210 నెంబరుగల అభ్యర్థి తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు.

ఎమ్. ఎస్సీ. (ప్రీవియస్)-

జువాలజీ

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు.

169 170 171 172 174 175 177 178 179 180 182 183 184 185 186 187 188 189 190 191 192 193 194 195.

ఎమ్. ఎస్సీ. (ఫైనల్)-

జువాలజీ

ప్రథమ శ్రేణిలో మెరిట్ ప్రకారం ఉత్తీర్ణులయిన అభ్యర్థుల నెంబర్లు: 284 288 285 294 283 293.

ద్వితీయ శ్రేణి: 281 282 286 287 289 290 291 292 295 297 299.

298 నెంబరుగల అభ్యర్థి తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు.

ఎమ్. ఎస్సీ. (ప్రీవియస్)—

జియాలాజీ

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు.

74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 92 93 94 95 96 97.

ఎమ్. ఎస్సీ. (ఫైనల్)-

జియాలాజీ

ప్రథమ శ్రేణిలో మెరిట్ ప్రకారం ఉత్తీర్ణులయిన అభ్యర్థుల నెంబర్లు: 249 258 257 254 250 259 260 253 256 261 252 255.

ద్వితీయ శ్రేణి: 248 251 262 263 264 265 266.

—

ప్రేగ్‌లో సర్దార్ హుసుమ్‌సింగ్

ప్రేగ్, జూన్ 19

లోకసభ అధ్యక్షులు సర్దార్ హుకుం సింగ్ నిన్న చెకోస్లవాకియా జాతీయ శాసనసభ అధ్యక్షులు జెడెక్ ఫెర్నర్‌ను కలిశారు. వ్యవసాయ కాంపైన్ ఇన్చార్జి వచ్చిన శ్రీ హుకుంసింగ్ చెకోస్లవాకియా శాసనసభ వ్యవసాయ కమిటీ సమావేశానికి హాజరయినారు.

ప్రప్రథమ రష్యన్ మహిళ అంతరిక్ష యానం

విశ్వసౌందర్య సందర్శనం

వెలంటీనా వ్లాడిమెకోవ్నా టెరష్కోవా స్త్రీలలో మొట్టమొదటి అంతరిక్ష యాత్రికురాలు. కర్మాగారములో కార్మిక స్త్రీగా జీవితం ఆరంభించిన ఈ మె ఇప్పుడు 144 మైళ్ళ యెత్తున భూమిచుట్టూ పరిభ్రమిస్తున్నది. ప్రపంచంలోని ప్రజలందరికన్నా ఆమెమీద ఉన్నాయి. ఆ మె కళ్ళు మాత్రం విశ్వసౌందర్య రసాస్వాదనలో నిమగ్నమై ఉన్నాయి. కారునలుపు రంగులో ఉండే ఆకాశంలో ఆమెఏమి చూడగలుగుతున్నది? ఆమెఏమి చూడగలిగినదీ ఇంకా మనకి తెలియజేయలేదు. అత్యానందపు ఉద్వేగాలతో వెలిబుచ్చే భావాలను బట్టే మనం ఆమె చూడగలిగినది ఏమిటో ఊహించుకోవాల్సి ఉంటుంది. "అదిగో సముద్రం! ఇదిగో భూమి! నాకు బలే హాయిగా ఉంది" అంటూ తన ఉద్వేగాన్ని వ్యక్తపరుస్తూ ఉచ్చరించినట్లు చెప్పే వాక్యాలను బట్టే మనం ఊహించుకోవలసి ఉంటుంది. ప్రస్తుతానికి ఆమె యెటువంటి సుందర దృశ్యాలను తిలకించ గలిగిన దీనూ, ప్రతి 88 నిముషాలకీ ఒకసారీ పరిభ్రమణం చేసే వలంటీనా టెరష్కోవా యేమి చూడగలిగినదీ ఊహించుకోవాలంటే ఇంతకు పూర్వం అంతరిక్షయానం చేసివచ్చిన గగారిన్, టైటోవ్, పోపోవిచ్ వంటివారు చెప్పిన మాటలూ వ్రాసిన రచనలే ఆధారం. ప్రప్రథమ ఖగోళ యాత్రికుడు గగారిన్ ఇలా అన్నారు. యెరవయినా సరే వివిధ ఖండాలనూ ద్వీపాలనూ పెద్ద నదులనూ బ్రహ్మాండమయిన జలాశయాలను స్పష్టంగా తిలకించవచ్చు. భూమి గోళాకృతిని మొట్టమొదటిసారిగా నేను నా కళ్ళతో చూడగలిగాను. భూమ్యాకాశాలు కలిస్తే ఆరేఖ సౌందర్యంవర్ణనాతీతం. నీలాకాశంలో నుంచి నల్లనిభూతలానికీవచ్చే క్రమాను గతమైన పరిణామం అత్యద్భుతం. ఈ సౌందర్యం వర్ణనాతీతమైనది"అన్నారు గగారిన్. ఖగోళ యానం చేస్తూ గగారిన్ తన పోటుపుస్తకములో వ్రాసుకున్నాడు. కొంతసేపు నిద్రపోయాడు కూడా. ఐతే తాను తిలకించిన విషయాలను వ్రాసేటప్పుడు పుస్తకములోలో తేలిపోకుండా గట్టిగాపట్టుకోవలసి వచ్చిందని ఆయన చెప్పాడు. వెలంటీనా టెరస్కోవా కూడా యీ సమయంలో అదేస్థితిలోఉండిఉంటుంది. కారునలుపు రంగు ఆకాశాన్ని గురించీ నక్షత్రాలూ, భూమి మీద కంపెనున్నెండు రెట్లు కాంతిగా ఉండే సూర్యుడూ, నిముష నిముషానికీ మారుతూండే వాతావరణపరిస్థితులూ మొదలయిన విషయాలన్నీ ఆమె గమనించి వ్రాసుకుంటూ ఉండి ఉంటుంది. అంతేకాదు, ఆమె కాస్సేపు గ్రహకూటముల మధ్య ఉంటుంది. మరుక్షణములో నక్షత్రపథంప్రవేశిస్తుంది. నమ్మశక్యంకానిపాలపుంతలో ప్రవేసిస్తుంది. మరికొంతసేపట్లో అక్కడ ఉండే ఇతర సూర్యులనూ, గ్రహకూటములనూ నయనపర్వంగా తిలకించే భాగ్యం ఆమె అనుభవిస్తూ ఉండి ఉంటుంది. పసిపిల్లలను ముగ్ధులను చేసే విశ్వసౌందర్యం కళ్ళారా చూచి ఆనందించగలిగిన అపూర్వావకాశం పొందగలిగిన ధన్యురాలు ఆమె.

వెలంటీనా టెరస్కోవా ఒంటరిగా ఉంది. ఐనా నిజంగా ఖగోళములో ఆమె పూర్తిగా ఒంటరి కాదు. ఆమెకు కొద్ది దూరంలోనే మరో పథములో కర్నల్ వైకోవిస్కీ కూడా భూపరిభ్రమణం చేస్తున్నాడు. అంతేకాదు. భూమినుంచి లక్షలాది ప్రజలు ఆమెను పరికిస్తూ ఆమె ప్రతీచర్యనూ గమనిస్తున్నారు. అనప్పటికీ ఆ మె ఒంటరిదే. యెడతెగనంటే తానుఆర్జించిన ప్రావీణ్యం పొందిన శిక్షణా, సమయస్ఫూర్తీ ఆధారంగా సమాచారం పంపించి యే పరిశీలనలకోసం, తానీ అంతరిక్షయానానికి పూనుకోవలసి వచ్చిందో ఆ ప్రయోగం విజయవంతం చేయాలి. ఆదివరకే యెంతో పురోగమించిన ఆధునిక విజ్ఞానాన్ని మరో అడుగు దుకుతీసుకుపోవాల్సిన బాధ్యత ఆమెపై ఉన్నది.

నిన్న ఉదయం పత్రికలలో ఖగోళ యాత్రికురాలి దస్తులలో కనిపించిన వెలంటీనా టెరస్కోవా మందహాసపుతిలకిసిన ముఖారవిందం ఎటువంటి వారిలోనైనా దృఢవిశ్వాసాన్ని పురికొల్పజేస్తుంది. ఆమె మహాధైర్యసాహసాలకి ప్రతిబింబం.

విమానయానానికి మూలకారకులైన వారిమధ్యలో పరికి చెందినదే వెలంటీనా టెరస్కోవా. విమానంలో మొట్టమొదటిసారిగా ప్రయాణంచేసిన మహిళ యదాంబరాలపై వెళ్ళియే. ఆ సంఘటన జరిగినది 1908 వ సంవత్సరంలో. ఆమె యెక్కిన విమానము 12 అడుగుల యెత్తున ఎగిరి 650 అడుగుల దూరం ప్రయాణం చేసింది. నేల మీద పడడగా ఆమె నే ఆ విమానము నడపవిచ్చారు కాని అసలు యెగిరేటప్పుడు దానిని నడిపినవారు బిలోడిలోగోవ్. బలే ఆ సంఘటన అనాడు ఎటువంటి ఉద్వేగ సంచలనాలు కలుగజేసిందో ఈ నాడు వెలంటీనా టెరస్కోవా ఖగోళ యాత్ర కూడా అంతటి సంచలనమేకలుగజేసింది. భూమికి 144 మైళ్ల యెత్తున పరిభ్రమిస్తోంది. ఈ ప్రప్రథమ ఖగోళ యాత్రికురాలు 1908 కీ 1963 కీ ఎంత దూరం.

.....

దక్షిణ రొడీషియా ప్రవహాలపై చర్చ

అవసరమైనచో సమితి జనరల్

అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

న్యూయార్క్, జూన్ 19

దక్షిణరొడేషియాలో తిరిగి ఏమైనా పరిణామాలు సంభవించినచో సమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేకసమావేశాన్ని జరుపాలని పదకొండు ఆసియా-ఆఫ్రికా రాజ్యాలు మరియు యుగోస్లావియా సిఫారసుచేశాయి.

వలసవ్యవహారాల సమితి ప్రత్యేక ఉపసంఘానికి అందచేసిన తీర్మానంలో కాంబోడియా, ఇథోపియా, ఇరాన్, ఇరాక్, ఐవరీకోస్టు, మడగాస్కర్, మాలి, నిరాలోన్, నిరియా, టాంగనీకా, ట్యునీషియా, యుగోస్లావియా ఈ ప్రతిపాదనను చేశాయి. వయోజన ఓటింగు పద్ధతిపై ఎన్నుకోబడిన ప్రభుత్వము ఏర్పడనిది దక్షిణరొడేషియాకు పూర్తి స్వాతంత్ర్యం ఇవ్వరాదని ఈ తీర్మానంలో సూచింపబడినది.

—

చిటగాంగ్ జిల్లాలో వరదల బీభత్సం

పదివేలమందికి నిరాశ్రయత

ఢక్కా, జూన్ 19

మాతాముహరినది గట్లుతెగి వరద నీరు పలుప్రాంతాలకు వ్యాపిస్తుండటమువల్ల చిటకాంగ్ జిల్లాలోని వరద పరిస్థితి మరింత క్లిష్టమైనది.

ఈ నది ప్రవాహగమనం మారడం వల్ల ఏర్పడిన వరదలు కనీసం పదివేల మందిని నిరాశ్రయం చేశాయని గత రాత్రి చిటకాంగ్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

—

కోహినూర్ గ్లాసు ఫ్యాక్టరీ కార్మికుల సంఘం ఎన్నికలు

హైద్రాబాదు, జూన్ 19

కోహినూర్ గ్లాస్‌ఫ్యాక్టరీ కార్మికుల సంఘం అధ్యక్షుడుగా శ్రీ జి. వెంకటస్వామి ఎన్నికైనారు.

శ్రీయుతులు ఎస్.నరసింహమయ్య, నియాజీ (ఉపాధ్యక్షులు: ఆర్. అబ్బయ్య (ప్రధాన కార్యదర్శి); బాయారెడ్డి మల్లయ్య, పి. యాదగిరి రాజలింగం (కార్యదర్శులు; వెంకటరావు (కోశాధికారి).

—

తెలంగాణాలో ఈఏడు రు.20 కోట్లకు పైగా వ్యయం

హైద్రాబాదు, జూన్ 19

1962-63 సంవత్సర కాలములో తృతీయ పంచవర్ష ప్రణాళికకు సంబంధించి-ప్రత్యేకంగా తెలంగాణాలో జరిగిన అభివృద్ధిని రాష్ట్రప్రభుత్వం నేడిక్కడ సమావేశమై సమీక్షించింది.

1962-63వ సంవత్సర కాలములో తెలంగాణా ప్రాంతములో ప్రణాళికపై మొత్తము 20 కోట్ల 24 లక్షల రూపాయల ఖర్చు చేయబడ్డాయనీ, లోగడ ఈ సంవత్సరానికి 19 కోట్ల 99 లక్షల రూపాయలే నిర్ణయించబడగా, 25 లక్షల రూపాయలు అక్కువగా ఖర్చు చేయడం జరిగిందనీ, వెల్లడించబడింది.

ఇదే సంవత్సర కాలానికి ఆంధ్రప్రాంతానికి 30 కోట్ల 47లక్షలు కేటాయించగా 29 కోట్ల 66 లక్షలు వ్యయం చేయబడ్డాయనీ పేర్కొనబడింది.

....—

జాతీయ రక్షణ నిధికి మరో రు. 10 లక్షలు

జమ్మూ, కాశ్మీరు ప్రభుత్వంచే

శ్రీనగర్, జూన్ 19

జాతీయ రక్షణ నిధికి మరో పది లక్షల రూపాయల చెక్కును కాశ్మీర్ ప్రధాని బక్షీగులామ్‌మహ్మద్ ప్రధాని నెహ్రూకు అందచేశారు. నిన్న సాయంత్రం జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్ వర్కర్సు క్యాబినెట్‌లో ఈచెక్కు అందివ్వబడినది. జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రము తరపున జాతీయ రక్షణ నిధికి రు. 30 లక్షలు నగదు, 5న్నర మంగళసూత్రాలు, 5న్నర మంగళసూత్రాలు వెండి ఇచ్చినది.

లేఖావళి

జంట నగరాలలో పరిశుభ్రత

అయ్యా!

మునిసిపల్ కార్పొరేషన్‌వారు, జంట నగరాలైన సికింద్రాబాదు, హైదరాబాదులలో పరిశుభ్రతను పాటించవలెను. కొన్ని ముఖ్య వీధులు తప్ప తతిమ్మా వీధులలోమలమూత్రములూ చెత్త చెదారములు మురికి కాల్వలు, ఈగలు, దోమలు మురిగి పోయినపండ్లు కూరగాయలు బహిరంగ మాంస విక్రయాలు కొన్నిచోట్ల మాంసపుముక్కలను రోడ్లపై పెట్టి అమ్మకాలు, అనేక అపరిశుభ్రతతో నడిపించుచున్న మోటర్లు రోడ్లపైన మూకుడుగిన్నెలు పెట్టి పదార్థములను చేయటమూ, దుమ్ము దుమారములు ఈ మూసెలో పడుటము ఇట్లు అనేక రూపములలో అపరిశుభ్రత తాండవ మాడుచున్నది. యీ కారణాలచేత క్షయవ్యాధులు, ఉబ్బసాలు, మలేరియా జ్వరాలు అనేక విధముల ఆరోగ్యములకు భంగము కలిగి నలిగి పోవుచున్నదృశ్యములు చూచిన యెడల మునిసిపల్ పరిపాలనకు ఎంత వెనుకబడి అనాగరికతకు యున్నామో తేట తెల్లమగుచున్నది. అనేక పథకాలను రూపొందించుచున్నది. కాని ముఖ్య ఆరోగ్యమునకు భంగకర మయ్యే చర్యలకై య

మెసర్స్ కళ్యసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

నెం. 41412 (42262)

హైదరాబాద్, జూన్ 17

(స్టాటల్ ధరలు)

(స్టాటల్ అంటే 100కిలోగ్రాములు)

పల్లీలు విత్తనం	55-00 58-00
గుల్లలు	61-00 63-00
19 నెంబర్లు	52-00 56-00
దొడ్డ రకం	49-00 51-00
[illegible]	51-00 52-00
వేరుశనగ రాసులు	57-00 61-00
బంగారుశీగలు	
నాటుపెయ్యం	48-00 49-00
24 నెంబర్లు	
25, కె. కె. పెయ్యం	
కొత్తసాంబర్లు	68-00 74-00
పాతసాంబర్లు	68-00 73-00
కుసుమపెయ్యం	
పచ్చగుల్లలు	36-00 38-00
నష్టకొన్నలు	29-00 32-00
తెల్లకొన్నలు	42-00 47-00
నువ్వులు	145-00 147-00
కందులు పెద్దవి	60-00 65-00
కందులు చిన్నవి	57-00 61-00
మినుములు	70-00 75-00
సెనగలు	45-00 46-50
పెసలు	42-00 46-00
ఉలవలు	30-50 31-00

దివాన్ దేవిడి వద్ద 23-6-68 ఆదివారం ఉ॥ 10 గం.

వేలం అమ్మకం

నిజాం సుగర్ ఫ్యాక్టరీకొత్త పెద్ద పైపులు గోడౌన్ సామా, ఫర్నీచర్, క్లాత్, పాత్రలు, పైపులు, గృహోపయోగపు వస్తువులు, రంగూన్ వుడ్ బల్లలు, పాలములు, తలుపులు, కిటికీలు, కరుగు పెంకు పెట్టెలు, బరువు కమ్మలు, గడ్డలు, నిర్మాణపు వస్తువులు గలవు.

జూన్ 22 శనివారం తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్
ఫోన్: 44111

వివేకవర్ధని ఎడ్యుకేషన్ సొసైటీస్

సాయంత్రపు ఉన్నత పాఠశాల

(తెలుగు మీడియం)

గోలిగూడ: హైదరాబాద్.

మంచి అనుభవంగల ఉపాధ్యాయులచే బోధించబడును. 9, 10 తరగతులకు 15-6-68 నుండి ప్రవేశం గలదు. స్కూల్ వేళలు సా॥ 6-00 నుండి 9-15 వరకు. తగినంతమంది వుంటే వెయిటింగ్ హాల్ ఎస్. సి. విద్యార్థులకు టుటోరియల్ తరగతులు కూడా తెరవబడును.

వివరములకు సంప్రదించండి:

ప్రధానోపాధ్యాయుడు
వి. వి. ఎక్స్‌టెన్షియర్ హైస్కూల్
హైదరాబాద్
(సం) (ఆర్. వి. మనోహర్)
గౌరవ కార్యదర్శి.
వి. వి. ఎడ్యుకేషన్ సొసైటీ.

A. A.

మునిసిపల్ కమీషనర్ శ్రీ అజిత్‌సింగ్

జూలై మొదటి వారంలో పదవీ స్వీకరణ

హైదరాబాదు, జూన్ 19

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గా నియుక్తులయిన శ్రీ అజిత్‌సింగ్ జూలై మొదటి వారములో పదవీస్వీకారం చేయనున్నారు.

ప్రస్తుతం కార్పొరేషన్ విద్యుత్ అడిషనల్ కమీషనర్ శ్రీ ధర్మరాజమాధవ్ నిర్వర్తిస్తున్నారు.

బెల్లం	95-00 105-00
నిరవధారాసులు	290-00 295-00
విత్తనందు	45-00 70-00
వుల్లిగడ్డ	22-00 27-00
యెర్రిగడ్డ	80-00 85-00
తెల్లనువ్వులు	100-00 115-00
ఆముదాలు	55-00 56-00
ధనియాలు	70-00 75-00
కుసుమలు	47-00 48-00
జలాతిపల్కు పెద్దది	100-00 110-00
జలాతిపల్కు సం॥18	75-00 83-00
బన్నిగోధుమలు	60-00 70-00
శర్ బతిగోధుమలు	52-00 58-00
కందిపప్పు పెద్దది	83-00 88-00
కందిపప్పు చిన్నది	79-00 83-00
సెనగపప్పు	55-00 56-00
మినుపపప్పు	100-00 104-00
పెసరపప్పు	66-00 69-00
పల్కుసూజి 108శే	18-37 18-50
కల్నిపిండి	25-00 25-25
మినుములు	
పట్టిగింజలు	36-00 38-00



హైదరాబాద్-ఎ

శుక్రవారం జూన్ 21

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత కార్యక్రమ వివరణ, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 గాంధీసూక్తి, 7-30 వి. సరస్వతి: వీణ, 7-45 ఆర్. జి. పరోపకారం, 8-00 ఆం-వా, 8-15 చేతికి ఎముటలు, 8-30 శ్రీ. చంద్రమౌళి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 రేడియో కళాశాల, 1-30 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి పరె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి పరె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 మరాఠీ వార్తలకు, 7-00 తె-వా, 7-15 గ్రామీణ పథకం (ఉర్దూ), 7-30 హైదరాబాద్ బి పరె, 7-45 కళాత్మక సంగీత కచేరి (మద్రాస్ నుండి రికార్డు), 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 నాటిక (విజయవాడ నుండి రికార్డు), 9-45 జాతీయ అత్యవసర పరిస్థితిపై ఉర్దూలో కార్యక్రమం తె కువాటికలు, 10-15 ఆర్. పి. పరోపకారి, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగణమన.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ పరె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ పరె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ పరె, 2-00 వాతావరణ సూచన, వి. సరస్వతి వీణ, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ పరె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయశ్రీ నాటక రచన: శంకరమంచి సత్య, 7-45 హైదరాబాద్ ఎ పరె, 9-15 ఇండియా-చైనా ఘర్షణ, 9-30 హైదరాబాదు ఎ పరె, 9-45 కె. చంద్రమౌళి, 10-30 హైదరాబాదు ఎ పరె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

నూనెకొరకై ఇతర ప్రాంతాలలో గూడా అన్వేషణ

మన ఇంధన తైల అవసరాలు పెరిగిపోతున్నాయని శ్రీ మాలవ్యా వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 19

మన దేశపు ఇంధన తైల అవసరాలు పెరుగుతున్నందున నూనెకొరకు ఇతర ప్రాంతాలలో అన్వేషించాలనే నూనె మరియు ఖనిజ వాయువు కమిషన్ ప్రతిపాదనల భారత ప్రభుత్వ పరిశీలిస్తున్నదని కేంద్ర గనులు ఇంధన తైల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నిన్న తెలిపారు.

నూనె మరియు ఖనిజవాయువుకమిషన్ అధికారులు మరియు సిబ్బంది దేశమంతా దేశంలో మాట్లాడుతూ, మన దేశాన్ని పరిశుద్ధపర్చాలని మనం కోరుకోవడము లేదని నూనె కొరకై అన్వేషణ మనము ఆహ్వానించిన దేశం మరియు ప్రభుత్వం అనుమతితోనే జరుగుతుందని మాలవ్యా అన్నారు.

నూనెను అధికంగా వాడుకునే దేశాలలో భారత దేశం ఒకటి. మరొకపదిన వత్సరాలలో మన దేశపు ఇంధన తైల అవసరాలు ఇరవై శాతానికి పెరుగుతాయి. ప్రపంచంలో చైనాతర్వాతమన దేశమే రెండవది కాగలదు. నూనె ఖనిజ వాయువు కమిషన్ పర్యవేక్షణ ఆరు సంవత్సరాలే అయినా ఈ ఆరేళ్లలోఇది చేసినపని గమనార్హమైనదని నూనెకై అన్వేషణలో ప్రశంసనీయంగా పని చేసిందని మాలవ్యా అన్నారు.

మద్రాస్ రాష్ట్రంలోనే కాక అండమాన్ దీవులలోగూడా నూనెగనులకై అన్వేషణ ప్రారంభమైనది. అస్సాములోని రుద్రసాగర్ ప్రాంతంలో మరో నూనె గని బయల్పడినది. బిహార్‌లోని పూర్ణియా రియల్‌ల వద్ద గూడా నూనెకై బావులు త్రవ్వబడి పరీక్షలు జరుపబడుతున్నవి. పంజాబ్‌లోనిజ్వాలాముఖి దగ్గరి ప్రాంతాల నూనెకొరకై డ్రిల్లింగు పని ప్రారంభింపబడినది. రాజస్థాన్‌లోని జైసాల్మర్ ఎడారిలోగూడా నూనెకొరకై అన్వేషణసాగుతున్నది. గుజరాత్‌లో 14 ప్రాంతాలలో నూనె కొరకు అన్వేషణ కొనసాగుతున్నది అని శ్రీ మాలవీయ తెలిపారు.

నూన్‌మతి, బాంబాయి, కోయిలనూనె శుద్ధి కర్మాగారాల శక్తి పెంచబడుతుందని పెట్రోలియం ఉత్పత్తుల పంపకము వ్యవస్థగూడా పూర్తిగా అభివృద్ధిపరచబడుతుందని మాలవ్యా చెప్పారు.

క్షేత్ర ప్రచార కార్యక్రమాలు

హైదరాబాద్, జూన్ 19

సమాచార, పౌర సంబంధాల శాఖ గత ఏప్రిల్‌లో నిర్వహించిన క్షేత్ర ప్రచార కార్యక్రమాలకు మొత్తము 3,65,485 మంది వ్యక్తులు హాజరయ్యారు. జిల్లా పౌర సంబంధాధికారులు ఈ నెలలో 145 చలన చిత్ర ప్రదర్శనలను నిర్వహించగా వాటిని 1,43,730 మంది తిలకించారు. ఈ మాసంలో 35 ప్రదర్శనలు జరిగాయి. 49 760 మంది వాటిని చూశారు. ఈ కాలంలో జరిగిన 120 సంగీత, నాటక కార్యక్రమాలకు 1.04,935 మంది హాజరయ్యారు. పౌర సంబంధాధికారులు ఈ నెలలో చర్చ, వక్తృత్వ కార్యక్రమాలలో సహా 151 బహిరంగ సమావేశాలను గూడా ఏర్పాటు చేశారు. వాటికి 67,010మంది హాజరయ్యారు.

వరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తి రంజని: [హైదరాబాదు నుండి రికార్డు], 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటివిశేషం, 7-20 గాంధీ మార్గము, 7-30 జి. పి. శివానందం, సి. ఆర్. శారద వీణ, 8-00 ఆం-వా, 8-15 హైదరాబాద్ పరె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 రేడియో కళాశాల (హైదరాబాద్ నుండి రికార్డు), 1-30 భారతదేశం - చైనా ఘర్షణం రూపకము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయశ్రీ రూపకము [హైదరాబాద్ నుండి రికార్డు], 7-45 సంగీత కచేరి (మద్రాసునుండి రికార్డు), 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఇండియా - చైనా ఘర్షణం, 9-30 ఒకే గాడు గులో నాటిక, 9-45 ఎం. డి. రామబాబ్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

నిజాం, అల్లాడిన్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్

వర్క్‌షాపుల భవనాలను రాష్ట్ర విద్యామంత్రి శంకుస్థాపన

హైదరాబాద్, జూన్ 19

రాష్ట్రవిద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజు నిన్న ఉదయం పొద్దుగుంటలోని నిజాం, అల్లాడిన్ సాంకేతిక విద్యాకేంద్రానికి సంబంధించిన వర్క్‌షాపుల నూతన భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో విద్యామంత్రి ప్రసంగిస్తూ రాష్ట్రంలో సాంకేతిక, వృత్తి విద్యల ప్రగతికి అవసరమైన సహాయము అందచేసే ఉద్దేశంతో ప్రభుత్వము ఉన్నదన్నారు. రాష్ట్రములో పరిశ్రమల రంగం అధ్వర్యాన నిర్వహించబడుతున్న పరిశ్రమ సాంకేతిక విద్యాసంస్థగా దీనిని పేర్కొంటూ సమీపకాలపు వారికి యిది ఎంతో ప్రయోజనకరంగా ఉండటం గమనార్హమన్నారాయన. నిజాం ధర్మనిధి సంస్థ విద్యారంగానికి చేస్తున్న సేవను ప్రస్తావించి సేవాభిలాషులు తెలంగాణా ప్రాంతానికే పరిమితం కాకుండా ఆంధ్ర ప్రాంతానికి గూడా అందేట్లు చూడవలసిందని ధర్మనిధి సంస్థ నిర్వాహకులకు సూచించారు. కీర్తి శేషులు ఖాన్ బహదూర్ అబ్దుల్ అల్లాడిన్ కుటుంబీకులు విద్యావ్యాప్తికై చేస్తున్న కృషిని రాష్ట్ర మంత్రి శ్రీ పి.వి.జి. రాజు ప్రస్తుతించారు. నిజాం, అల్లాడిన్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ గౌరవ కార్యదర్శి శ్రీ హాతిబుర్ రహమాన్ తమ స్వాగతోపన్యాసంలో సంస్థ చరిత్రను సాంకేతిక విద్యారంగంలో చేసిన కృషిని సాధించిన ప్రగతిని ప్రస్తావించారు.

బ్రహ్మపుత్రానది పరదలు

పలు ప్రాంతాలు జలమయం: రోడ్లకు, గట్లకు గండ్లు

షిల్లాంగ్, జూన్ 19

ఈ నెల 13వ తేదీనగల నీటిమట్టము కన్నా బ్రహ్మపుత్రానది నీరు రెండు అడుగుల ఎనమిది అంగుళాలు తగ్గినది. బ్రహ్మపుత్రానది యొక్క ఉత్తరము వైపు ఉపనదులన్నీ ఈ నెల 7వ తేదీ నుండి పెరిపిలేకుండా వర్షాలు పడుతున్నందువల్ల వరదనీటిని నింపుకొని విస్తృతిస్తున్నవి. ఈ నదులు బైధల్, మరిధల్, సిస్సి, గయి, గయినది వరదలవల్ల కుమిటియాదగ్గ ఉత్తర భాగపు రోడ్లు గండ్లు పడినవి. దీనివల్ల సుమారు జూన్ దాని పరిసర గ్రామాలు జలమయమైనవి. సిసోన్ మాఖ్ వద్దగల గట్లు కందులిజాన్ వద్దగల పి.డబ్ల్యు.డి. రోడ్డు దెబ్బతిన్నది. బ్రహ్మపుత్రా గట్లపై 24వ మైలు వద్దగల గుండని ఆవరట్ట మరియు సుయిసీ వరదలవల్ల గండ్లుపడి కొట్టుకుపోయినవి.

బైధల్ గట్టు రెండుచోట్ల గండ్లు పడినవి. ఐదురిరిరి, 8గల్ మిరి బాలి గాంప్ ప్రాంతాలలో క్రింగగల గ్రామాలు జలమయమైనవి. ఆ ప్రాంతాలలో వరదనీటివల్ల చేలు వైగల పంటలు దెబ్బతిన్నవి.

చింతపల్లి సమితి ప్రగతి

నల్లగొండ, జూన్ 19

చింతపల్లి పంచాయతీ సమితి ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన వివిధ రంగాలలో వెనుకబడ్డగ కృషి సల్పింది. రంపోళ్లు ఎరువుల పథకం క్రింద మే నెలలో 63 ఎరువు గుంటలు త్రవ్వబడ్డాయి. 18 వ్యవసాయ ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి.

417 నత్తులకు చికిత్స జరుపబడింది. 12 కంచినీటి బావులు త్రవ్వబడ్డాయి.

కువైత్ రెండవ స్వాతంత్ర్య దినోత్సవం

కువైత్, జూన్ 19

కువైత్ రెండవ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నేడు జరుపుకున్నది.

1961 జూన్ 19వ తేదీన కువైత్ స్వాతంత్ర్యాన్ని పొందినది. 1961 డిసెంబరులో ఇది అరబ్ లీగ్‌లో చేరినది. 1962జనవరిలో నూతన రాజ్యాంగ నిర్మాణ పరిషత్తు ఏర్పడినది. ఇది సిద్ధం చేసిన రాజ్యాంగం గత నవంబరు నుండి అమలులోనికి వచ్చింది.

నేటి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా 230 మంది ఖైదీలు జైళ్ళ నుండి విడుదల చేయబడినారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల స్థితిగతులు

మెరుగు పరచడానికి చర్యలు

న్యూఢిల్లీ, జూన్ 19

కేంద్ర ప్రభుత్వోద్యోగుల స్థితిగతులు మరి మెరుగు పరచడానికి అనేక చర్యలు తీసుకోడం జరిగిందని వాడకం ద్వారా సహకార సంఘాల స్థాపన, ప్రభుత్వ క్యాంటీనులు లేక సహకార పద్ధతిపై క్యాంటీనుల స్థాపన, వైద్య విద్యా సౌకర్యాలు, యితర సంక్షేమ చర్యలు మొదలైనవి అమలు జరుపుతున్నారు.

కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి సర్దార్ ఫతేసింగ్ అధ్యక్షత క్రింద 1960 లో పలు కొల్పబడిన సిబ్బంది సంక్షేమ సమాజ సంఘం సిఫార్సుల ఫలితంగా పై చర్యలు తీసుకున్నారు. ఆ సంఘం సిఫార్సులను కార్యదర్శుల సంఘం పరిశీలించి మెచ్చుకుంది.

కేంద్ర ఉద్యోగుల వాడకం దాన్ల సహకార స్టోర్సు ఢిల్లీ నగరములో ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలలోనూ, వసతి వాడలలోనూ నెలకొల్పబడ్డాయి. క్రమంగా దేశమంతటా వీటి శాఖలు ఏర్పాటు చేయబడతాయి వీటికి ప్రభుత్వం చవుకబడ్డరు వసతులు, వాటా ధరంలో సమంచేయు, పై తరగతి సిబ్బంది జీతాల నిమిత్తం సబ్సిడీ యిస్తున్నది.

ఇరవై ఐదు మంగికి పైగా సిబ్బంది పున్న ప్రభుత్వ కార్యాలయాలలో క్యాంటీను లేక ఉపాహారశాలలు నెలకొల్పి సరసమైన ధరలకు తినుబండారాలు అందజేస్తున్నారు. ఒక్కొక్క క్యాంటీనుకు 5,000 రూపాయల వరకూ వడ్డీ లేకుండా ఋణం యిస్తున్నారు.

ఉమ్మడి సిలబసు పోషణాశాస్త్రగల పాఠశాలలను ప్రోత్సహించడానికి కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఒక పథకాన్ని రూపొందించింది. ఎంచుకున్న పాఠశాలలకు ఆర్థిక సహాయం చేస్తారు.

దేశంలో నూరుచోట్ల హయ్యర్ సెకండరీ పాఠశాలలు ఏర్పాటుచేయడానికి నిర్ణయించారు. 1963-64 లో 30 పాఠశాలలు పనిచేయడం ప్రారంభిస్తాయి. ఇంగ్లీషు, హిందీ బోధనాభాషలుగా వుంటాయి. రక్షణ సిబ్బంది పిల్లలకు, బదిలీలయ్యే కేంద్ర ఉద్యోగుల పిల్లలకూ, అఖిల భారత సర్వీసులకు చెందిన ఉద్యోగుల పిల్లలకు, నగరాలకు వచ్చేవారికి నిలుగావుండేటందుకు యీ పాఠశాలలు నెలకొల్పనం జరుగుతున్నది. ఈ పథకం సక్రమ నిర్వహణకు నల్గురు ప్రాంతీయ ఉద్యోగులు నియమించబడ్డారు.

విశాఖ పద్ధతి ఆరోగ్యభీమా పథకం క్రింద డిస్పెన్సరీలు అనేక వసతివాడలలో నెలకొల్పబడ్డాయి. ఢిల్లీలో ప్రత్యేక ఆస్పత్రి నెలకొల్పడానికి నిర్ణయించారు.

అస్సాంలో వెయ్యి మంది ఉపాధ్యాయుల తొలగింపు

షిల్లాంగ్, జూన్ 19

పిల్లలకు ఉత్తమ విద్యను ఇచ్చే ఉద్దేశ్యంతో అస్సాం ప్రాథమిక విద్యా బోర్డు దాదాపు వెయ్యి మంది ప్రాథమికోపాధ్యాయుల వారి ఉద్యోగాల నుండి తొలగించివేసింది.

కైలాస శిఖర ఆరోహణ

భారతీయ పర్వతారోహక బృందం చే

అహ్మదాబాదు, జూన్ 19

గర్వాల్ జిల్లాలోగల హిమాలయ పర్వత శ్రేణులలోని కైలాస పర్వతాన్ని గుజరాత్ హిమాలయ పర్వతారోహక బృందం సభ్యులు ముగ్గురు ఈ నెల 16వ తేదీన ఎక్కారు.

ఈ కైలాస శిఖరం ఎత్తు 22742 అడుగులు. దీనిని అధిరోహించిన వారు మిస్ కోకిలా మెహతా, మిస్ నిలిని పటేల్, రాజేంద్ర పటేల్.

ఉస్మానియా అనుబంధ కళాశాలల అధ్యాపకుల సమావేశం

జూన్ ఆఖరు వారంలో

హైదరాబాదు, జూన్ 19

ఉస్మానియా విశ్వవిద్యాలయపు అనుబంధ కళాశాలల అధ్యాపకుల సదస్సును ఏర్పాటు చేయడానికై నియమితమైన ఒక సంఘం ఇటీవల ఇక్కడ సమావేశమైనది.

వివేకవర్ధిని కళాశాల అధ్యాపకుడు ని. నరసింగరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

అనుబంధ కళాశాలలకు చెందిన అధ్యాపకులందరి సదస్సును జూన్ ఆఖరు వారంలో జరపడానికి ఈ సంఘం నిర్ణయించుకుంది.

తటస్థ విధానమే చిన్న దేశాలకు అనుసరణీయం

సిలోన్ ప్రధాని శ్రీమతి బండారు నాయకే అభిప్రాయం

కొలంబో, జూన్ 19

సిలోన్ నిష్పాక్షిక విధానం ఉత్తమంగా కాపాడుతున్నదని తనకు నిశ్చయం ఇటీవలి ఇండియా-చైనా సరిహద్దు వివాదంలో సిలోన్ తటస్థ వైఖరులు కొన్ని చేకి నాయకత్వం వహించిన సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో భండారు నాయకే తెలిపారు. సిలోన్ ఇండియా-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికయి చేసిన ప్రయత్నంవల్ల ఆ దేశ పరిసరాలలో పరిస్థితి కుదుట పడిందని గూడా ప్రధాని వాఖ్యానించిన ఇంటర్వ్యూలో అభిప్రాయపడినారు వీరు.

కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొంది, ఆర్థిక పటిష్టతను సాధించడానికయి కృషిచేస్తున్న దేశాలు తటస్థవిధానాన్ని అనుసరించడమే ఉత్తమమైన మార్గమని శ్రీమతి బండారు నాయకే అన్నారు.

సిలోన్ ఆయుధసామాగ్రిపై ఎక్కువ ధనాన్ని వెచ్చించలేదు. యుద్ధములో దిగలేదు. కొత్తగా స్వాతంత్ర్యము పొందిన ఆఫ్రికా రాజ్యాలుతటస్థ విధానాన్ని అనుసరించడమే తగునని గూడ అన్నారు. తటస్థ విధానము వల్ల అన్ని దేశాలతో వాణిజ్య వ్యాపార ఆర్థిక సాంస్కృతిక సంబంధాలు సిలోన్ ఏర్పరచుకొన గల్గుతుందని ధీమాతో సిలోన్ సంబంధాలు సంస్కృతికరంగా ఉన్నాయని అన్నారు వీరు.

ఆయుర్వేద మాధవి

విటమినులన్నియు గల మంచి ఔషధం

గుండెజబ్బు, దగ్గు, తలనొప్పి, అలసట తగ్గించి, గుండె, మెదడు, లివర్ బలపరచునతలకు ది ఔషధం

(1) రామకృష్ణ ఏవాధాన
677- గాన్సీబజార్,
హైదరాబాద్-2

(2) శ్రీ వెంకటేశ్వర
ఆయుర్వేదాలయం
254- హిమాయత్‌నగర్ రోడ్డు,
హైదరాబాద్-1.

12 వ వారం!

లలితా శివజ్యోతి ఫిల్మ్స్ వారి:

లవకుశ

(ఈస్ట్‌మన్ కలర్)

బసంత్ హైదరాబాద్ 2-00, 6-00, 9-45.

నటరాజ్ సికింద్రాబాద్ 6-00, 9-45.

—భ్రమియా రిలీజ్.

2 వ వారం

తగ్గింపు రేట్లపై

నేడు ఆఖరి రోజు

నటరాజ్‌లో సా॥ 2-30 గం॥

ప్రత్యేక మాట్నీ.

విజయ వారి:

చంద్రహారం

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, శ్రీరంజని, రేలంగి.

పరంగల్‌లో ప్రాంతీయ సహకార సొసైటీ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 19

వరంగల్, కర్నూల్, విశాఖపట్నం, కాకినాడ ప్రధాన కార్యస్థానాలలో నాలుగు సహకార సొసైటీల రిజిస్ట్రార్ల ప్రాంతీయ కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి, ప్రస్తుతరాష్ట్ర రాజధానిలో జాయింట్ రిజిస్ట్రార్ నిర్వర్తిస్తున్న విధులను విశేషీకరించేందుకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం నిర్ణయించుకుంది.

కొత్తగా ఈ నాలుగు ప్రాంతీయ రిజిస్ట్రార్ల కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో, ఆయా ప్రధాన కార్యస్థానాలలోని నలుగురు జాయింట్ రిజిస్ట్రార్ల పదవులు రద్దుకావలసి వస్తాయి.

18 వ వారం

పుష్పా పిక్చర్స్ వారి:

తాజ్ మహల్

(ఈస్ట్‌మన్ కలర్)

ప్రభాత్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

—విజయ రిలీజ్.

నేటి రాత్రి

బద్రినాథ్ యాత్రను కుటుంబములతో చూడండి.

బుండేల్ ఖండ్ ఫిల్మ్స్ సమర్పించు:

ముల్ జిమ్

తా: ప్రదీప్ కుమార్, షకీల, ఎస్. ఎ. అన్సారి, నిలోఫర్, వజీర్, కాలీవారన్.

నిర్మాత అండ్ దర్శకుడు: ఎస్. ఎ. అన్సారి

సంగీతం: లిరిక్స్: రవి సాహిర్

ప్యాలెస్ - హైదరాబాద్

నేడే ఆఖరి రోజు

అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

—శ్రీ సిటీ కార్పొరేషన్ విడుదల

తీవ్రమైన సమస్యకు సమాధానం



ఐ.హెచ్.పి. దట్టించబడిన కాంక్రీట్ పైపులు, 200 అడుగుల హెడ్ మరియు అంతకు మించిన ఒత్తిడులకు నిలుచునట్లు ప్రత్యేకంగా రూపొందించ బడినవి. హైటెన్సైల్ వైర్‌ను ఉపయోగించుటవల్ల అత్యంత భద్రతను సాగే శక్తిని గలిగించును. ఈ ఈ పైపులను జోడించుటకు ఉపయోగించబడే రబ్బరు మీద చుట్టబడిన రింగులు, సాగే శక్తిని మరియు అత్యధిక ఒత్తిడికి నిలిచే గుణచంతమైన సీలును సమకూర్చుచున్నవి.

దీని పర్యవసానం, ఇదియే అసలైన సాగే శక్తిగల పైప్, పగలనిది మరియు నీటి పరపరా నిమిత్తం ఉపయోగించబడే మరియే పైప్ కంటె అర్థు తక్కువయగు నట్టిది. జామ్‌నగర్, మిరాజ్, హైదరాబాద్‌లం వంటి....ప్రాజెక్టులకు నీటి సరపరా నిమిత్తం ఇది విరివిగా వాడబడుచున్నది.



ది ఇండియన్ హ్యూమ్ పైప్ కం., లిమిటెడ్.

వాల్‌చంద్ గ్రూప్ సంస్థ ■ కన్‌స్ట్రక్షన్ హౌస్, బిల్డర్స్ ఎస్టేట్ బొంబాయి - 1

హాస్టల్స్‌లో కాలేజీ విద్యార్థులు:
ఒకడు శాశ్వతంగా ఇదే గదిలో, ఇదే క్లాసులో ఉంటాన అంటాడు,
మరొకడు మెదడు వృద్ధి కావాలని శీర్షాసనాలు వేస్తుంటాడు,
ఒకడు చదువుకోడానికి ట్యూషన్లు చెబుతోంటే
ఇంకొకడు ప్రేమలేఖల్తో గులిపడుతూ తెగురవేస్తుంటాడు—
అన్నిరకాల విద్యార్థినీ విద్యార్థులూవున్న సాంఘిక చిత్రం
అనురూపా వారి:
అనురాగం

దర్శకుడు: గామినీడు. మాటలు: ఆత్రేయ.
పాటలు:
ఆత్రేయ, దుల్లాది, కొసరాజు, నారాయణరెడ్డి.
సంగీతం: పెండ్యాల. కెమెరా: పి. నాగేశ్వరరావు
నిర్మాతలు: టి. హనుమంతరావు, డి. సూర్యనారాయణ.
నటీనటులు:- భానుమతి, టి. వరలక్ష్మి, గుమ్మడి, హరనాథ్, జానకి, శాంతి, నిరిజ, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య, భాయాదేవి, కె. వి. ఎస్. శర్మ, వై. వి. రావు మరెందరో.
క్రిక్కిరిసిన ప్రేక్షకులను అలరిస్తున్నది.
సాగర్ & ప్యారడైజ్
(హైద్రాబాద్) (ఎయిర్ కండిషన్డు) (సికింద్రాబాద్)
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-00 గం.
లక్ష్మి-వరంగల్లు రోజూ 2 ఆటలు (S. K. P)
రోజ్-నరసింహగర్ రోజూ 2 ఆటలు —వాణీ రిలీజ్.

22-6-63 (శనివారం) ఉ॥ 11-0 గం.
గొప్ప విడుదల
అత్యద్భుత సన్నివేశములుగల కుటుంబ గాథా చిత్రం
చిత్రకళా సమర్పించు:
కానిస్టేబుల్ కూతురు (తెలుగు)

వా॥ కృష్ణకుమారి, జగ్గయ్య, కాంతారావు, బాలసరస్వతి, గుమ్మడి, రమణారెడ్డి.
దర్శకత్వం: శ్రీ పి. పుణ్యక్య.
దీపక్ రాజేశ్వర్
హైద్రాబాదు సికింద్రాబాదు
రెండు థియేటర్లలో శని, ఆదివారములు 4 ఆటలు:
ఉ॥ 11-0, 2-30, 6-0, 9-30 గం.
మరియు రామా-వరంగల్
—చిత్రతారక పిడుపల.

స్వదేశానికి తిరిగి వెళ్ళిన చైనీయుల దుర్గతి

హాంకాంగ్, జూన్ 19

భారత దేశంనుంచి స్వదేశానికి తిరిగివస్తున్న చైనీయులకు స్వాగతం చెప్పినవారికి పునరావాసం కల్పించేందుకు గాను పెకింగ్ ప్రభుత్వం మహా అట్టహాసంగా విదేశీ చైనీయుల వ్యవహారాల సంఘం అధ్యక్షుడు శ్రీ లియో టెగ్-ఖిమ్ నాయకత్వం క్రింద 17 మంది సభ్యులతో ఒక సంఘం ఏర్పాటు చేసింది.

ఇండియా నుంచి వస్తున్న కొద్ది మంది-రెండువేలకు తక్కువమంది విషయము చూడడానికి 17మంది సభ్యులతో ఇంతపెద్ద సంఘం ఏర్పాటుచేసింది దేనికి అనిఎవరికైనా అనుమానం కలుగవచ్చు. 700 మిలియన్ల జనాభా గల చైనాలో ఇండియా నుంచి వచ్చే ఈ రెండువేలమందికి పునరావాస సౌకర్యం కల్పించడం ఏమంత కష్టమైన పని?

ఈ సంఘం ప్రచారంకోసం ఏర్పడిందా? కొంతవరకు ఇందుకేఅని చెప్పవచ్చు. ఈసంఘం ఏర్పడినట్లు అధికార పూర్వకముగా పెకింగ్ రేడియో, అధికారసంస్థ అయిన నవచైనా వార్తా సంస్థకూడా ప్రదర్శించడం జరిగింది. 1599లోనూ, 1960లోనూ ఇండోనీషియానుంచి స్వదేశానికి తిరిగివచ్చిన వేలాది చైనీయులకు పట్టినగతి పరిశీలిస్తే ప్రశ్నకు సమాధానం లభిస్తుంది.

ఇండోనీషియాలో నివసిస్తున్న సుమారు 40 వేలమంది చైనీయులు చైనాకు తిరిగి వచ్చారు. కాని వీరిలో 1300 మంది చైనానుంచి తప్పించుకొని మకావోకువెళ్ళారు. జనసమర్థం మరీ ఎక్కువగా ఉండే బుడతకీసుల వలస ప్రాంతమైన ఈ మకావోలో వీరవర్గాలతోకలిసి పూరి పాకలలో, గుడిసెలలో దరిద్రముగా జీవిస్తూ తిరిగి ఇండోనీషియాకు లేదాచైనాకు కాక ఇక మరెక్కడికైనా వలసపరులి వెళ్ళే దినం ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారు.

పెకింగ్ చేసిన బ్రహ్మాండమైన వాగ్దానాలు చూచి వ్యామోహంలో పడి, విచ్చి భ్రమలో పడి ఇండోనీషియాలో నివసిస్తున్న ఈ దురదృష్టవంతులు తమ భూములు ముట్టకట్టుకొని చైనా ప్రభుత్వం పంపిన ఓడల్లో ఎక్కి స్వదేశానికి తిరిగి వచ్చారు పాపంగంటెనాళతో ఇండోనీషియాలో నివసిస్తున్న చైనీయులను ఇలా చైనాకు చేరవేయడానికి ఈ నౌకలు 51 సార్లు ఇండోనీషియాకువెళ్ళివచ్చాయి. వారందరికీ క్వాంగ్‌టుంగ్, ఫుకేన్, క్వాంగ్సీ, యూనాన్, క్వైచో ల్ రాష్ట్రాలలో 25 క్షేత్రాలలో పని చూపించి స్థిరనివాసం కల్పించినట్లు ప్రకటించబడింది.

కాని వారికి ఆక్షేత్రాలలో సుఖముగా లేదు. వారిలో చాలామంది ఇండోనీషియాలో ఉండగా నగర వాసానికి అలవడ్డ వ్యాపారస్తులు, స్వదేశానికి తిరిగివచ్చిన కొద్దివారాలకే వీరిలో చాలామంది మాతృదేశపు ఇనుపసంకెళ్ళనుంచి తప్పించుకొని పోవడం జరిగింది. వీరిలో 1200మంది ఎలాగో మకావోకు తప్పించుకు పోగలిగారు. ఇలా వలసపోవడం ఇంకా సాగుతూనే ఉన్నది. వారిలో ఒక మెకానిక్ మకావోలో పత్రికా విలేఖరులతో ఇలా అన్నాడు. "చైనాలో మాకు ఏఆశాలేదు. కాంటన్‌లో జీవనోపాధి సంపాదించడానికి ఒక సంవత్సరం అంతా విశ్వప్రయత్నం చేశాను, కాని సాధారణ ఉద్యోగం దొరకలేదు.

వీరు తిరిగి ఇండోనీషియా రావడానికి ఇండోనీషియా ప్రభుత్వం అంగీకరించదు. ఇండోనీషియా-చైనా దేశాలు కలిసి చేసుకొన్న సంధినడుమ నించి ఇండోనీషియా జాతీయతగల చైనావారుదానిని విడనాడి చైనాకు వెళ్ళవచ్చును. కాని ఇలా ఒక సారి వదులుకొన్న తర్వాత మళ్లాంబారికి ఇండోనీషియా జాతీయత లభించదు.

ఇండోనీషియా నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళిన చైనీయులకు అటువంటి దుర్గతి పట్టింది. అందువల్లనే ఇండియాలో నివసిస్తున్న చైనీయులు స్వదేశానికి తిరిగివెళ్ళడానికి సమాత్రం ఆసక్తి కన్పరచడం లేదూ అంటే ఆశ్చర్యంగా లేదు.

భారతదేశంలో పట్టభద్రతాపరక విద్యాధ్యయనం పూర్తిచేసిన శ్రీ ఐసాక్ బావో వాంకాంగ్ కు తిరిగివచ్చి ఇండియాలో నివసిస్తున్న చైనీయులను రక్షించగా చూస్తున్నందుకు భారతప్రభుత్వాన్ని, భారతీయులనూ అభినందిస్తూ స్థానిక వార్తా పత్రికలకు లేఖలు వ్రాశాడు. ఆయన తనలేఖలో ఇలావ్రాశాడు.

నేనొక చైనావిద్యార్థిని. ఏర్పిస్టు గ్రాడ్యుయేటు కోర్సుని మిత్రం భారతదేశం వెళ్ళి రెండునంవత్సరాల పాటు విద్యనభ్యసించి గత వారమే తిరిగివచ్చాను. భారతదేశంపై చైనా దురాక్రమణ జరిగినప్పుడు నేను మద్రాసులో ఉన్నాను. నన్ను వారంతా చక్కగా చేసుకున్నారు. భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం తెచ్చిపెట్టిన ప్రమాదం నుంచి భారత జాతిని పరిరక్షించవలసిందనీ, నియంత్రత్వపాలన కుగురియైన చైనా ప్రజలపట్ల ఎటువంటి ద్వేషభావం పెట్టుకోవద్దని ప్రజలకు ఉద్బోధించారు".

శ్రీ చావో తన లేఖలో ఇలా ఇలా వ్రాశారు. "పిఠి అన్నిటి ఫలితముగా నేను పురవీధులలో స్వేచ్ఛగా తిరుగగలిగాను. నాకు ఎక్కడా ఎటువంటి అల్లరులు కనిపించలేదు. మద్రాసులోని చైనావారు తమ వ్యాపారం మామూలుగానే చేసుకుంటున్నారు. భారతదేశంలో మొత్తం సుమారు 50 మంది చైనావిద్యార్థులు నివసిస్తున్నారు. వారుఅందరూ సుఖంగా చదువుకొనసాగిస్తున్నారు.

భారతీయులు దయాదాక్షిణ్యాలు, నీతి నిజాయితీకలవారు. అతిథిమర్యాద ఎరిగినవారు. ఇండియాలోనా రెండు సంవత్సరాల కళాశాల జీవితానుభవం ఎన్నటికీ మరపురానిది. భారతదేశం సాధించిన అభివృద్ధి గమనించినప్పుడు నాదేశం భవిష్యత్తుపిచియు స్మరణకు వచ్చి ఎన్నోవిచారాలకులుగుమంది."

....—

ఎరువుల రవాణాకు రోడ్ల వినియోగం

కేంద్రం సౌకర్యం కలిగించిందని శ్రీ నాయుడు వెల్లడి

హైద్రాబాద్, జూన్ 19

సరిపడినన్ని వేగనులు లభించక పోవడము, ఫ్యాక్టరీలు, రేవులలో అత్యధికము కావడం ఇతర కారణాల దృష్ట్యా, రైల్వేలకు ప్రత్యామ్నాయముగా రోడ్డు రవాణాను వినియోగించుకోవడానికి సౌకర్యం కలిగించినట్లు ఇటీవల ప్రకటించబడింది. కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ సహాయ కార్యదర్శి శ్రీ ఐ. జె. నాయుడు పత్రికా విలేఖరులకు చెప్పారు.

ఫ్యాక్టరీకి, రేవుకు 250కిలోమీటర్ల దూరంలోగా, ప్రతి టన్నుకులోబడి ఉచితంగా ఎరువులను రవాణా చేయడానికి ఈ సౌకర్యం కల్పించబడింది.

కిలోమీటరంత ఎక్కువగా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందనీ ప్రభుత్వం ఇబ్బందులను ఎదుర్కొంటే, వాటిని తమ దృష్టికి తీసుకరావలసిందనీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను కోరిందని ఆయన అన్నారు.

ఎరువులను వాడుకోని కాలంలో, నిల్వలను పెంచుకోవడానికిగాను రాష్ట్రాలకు సహాయంచేసే దృష్ట్యా కేంద్ర ప్రభుత్వము రిబేటు కూడా కల్పించబడిందనీ శ్రీ నాయుడు తెలిపారు.

ఎరువుల వాడకాన్ని విస్తృతము చేసేందుకుగాను కాల్షియం, అమోనియమ్ నైట్రేట్ ధరమకూడా తగ్గించి ప్రభుత్వం తగ్గించిందనీ, శ్రీ నాయుడు అన్నారు.

ఈ తగ్గింపు ధరను పంజాబ్ బాగా వినియోగించుకొని, ఎరువుల వాడకాన్ని భారీపెత్తున కొనసాగిస్తున్నదనీ ఆయన అన్నారు.

ఆంధ్ర, మద్రాసులో యూరియా వినియోగం కూడా బాగా పెరిగిందన్నారు.

....—

ఉత్తరబోర్నియోకు ఆగస్టు 30 న స్వాతంత్ర్యం

కౌలాలంపూర్, జూన్ 19

ఆగస్టు 30వ తేదీ మధ్యరాత్రి ప్రిటిక్ వలసఅగు ఉత్తరబోర్నియో స్వాతంత్ర్యాన్ని పొందగలదు. ఉత్తరబోర్నియో ప్రతిపాదిత ముఖ్యమంత్రి డొనాల్డ్ స్టెఫెన్ ఈసమాచారాన్ని వెల్లడిచేశారు. ఉత్తరబోర్నియో మలేషియా సభ్యరాజ్యంగా ఉండగలదు.

ఉత్తరబోర్నియో స్వాతంత్ర్యోత్సవానికి మలయాప్రధాని టంకుఅబ్దుల్ రహమాన్ ఉపప్రధాని టంకుఅబ్దుల్ రజాక్ హాజరుకాగలరు.

—....

గ్రామీణ వాలంటీర్ దళంలో 13 వందల మంది ప్రవేశం

మహబూబ్‌నగర్, జూన్ 19

గ్రామీణ వాలంటీర్ దళములో 12,649 మంది, రక్షణ లేబర్ బ్యాచులో 13,350 మంది చేర్చుకోబడ్డారని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు శ్రీ గులాం దస్తగీర్ ఖురేషీ ఇక్కడ ప్రకటించారు.

రక్షణ లేబరు బ్యాంకులకోసము ఈ జిల్లాలోగల 785 పంచాయతీలు సమర్థవంతంగా పనిచేయు వలకి ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

నగరంలో రచయితల శిబిరం

అధ్యక్షులుగ శ్రీ పురిపండా అప్పలస్వామి ఎన్నిక

హైద్రాబాద్, జూన్ 19

కేంద్రశాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన రచయితల అనువాదకుల శిబిరం యీ ఉదయం యిక్కడ శాసన సభ్యుల వసతి గృహంలోకమిటీ హాలులో ప్రారంభమయింది. వచ్చే నెల 29 తేదీ వరకూ యీ శిబిరము నిర్వహించబడుతుంది. పద్నాలుగు భారతీయ భాషలకూ ప్రతినిధులుగా కనీసం ఇద్దరు రచయితలను ఈ శిబిరంలో పాల్గొనవలసి దని ఆహ్వానించారు. సాహిత్య అకాడమి, జాతీయ గ్రంథ సంస్థ తమ సలహాదార్లను ఈ శిబిరానికి పంపాయి. భారత ప్రభుత్వ శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. పాంచ్. చిట్టి యీ శిబిరాన్ని ప్రారంభించారు శ్రీ పురిపండా అప్పలస్వామి అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. తొలి సమావేశానికి 15 మంది రచయితలు హాజరయ్యారు.

కేంద్రశాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాలశాఖా మంత్రి, ప్రొఫెసర్ హుమ యూన్‌కబీర్ యీ శిబిరానికి ఒక సందేశము పంపారు. నిసుడు రచయితల శిబిరము మైసూరులో కృష్ణరాజసాగరువద్ద నిర్వహించబడింది. భాషాంతరీకరణ కృషిసర్వదా జ్ఞానవ్యాప్తికి దోహదం కూర్చుతుందని, వివిధభాషా వర్గాలమధ్యఐక్యతా సాధనకు అనువాదాలు ఉత్తమసాధనాలని ప్రొ॥ కబీరు తమ సందేశములో అన్నారు.

కేంద్ర వైజ్ఞానిక సాంస్కృతికవ్యవహారాల మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. పాంచ్. చిట్టి తమ ప్రారంభోపన్యాసంలో, అనువాద రచనలు చేసిన రచయితలకు ఈ శిబిరం ముఖ్యంగా పుద్దేశించబడినదనీ, సృజనాత్మక రచనలుచేసేవారే ఇక్కడ సమావేశమైనారని ఆశిస్తున్నామనీ అన్నారు. ఆధునిక భాషల అభివృద్ధి ప్రధానముగా ప్రభుత్వ బాధ్యత అయి వున్నందున, అందుకు సంబంధించిన వివిధ అంశాలను పరస్పరం చర్చించుకోడానికి ఈ శిబిరం ఏర్పాటు చేయబడింది. బహుభాషలుగల మన దేశంలో దేశభాషలలో విశిష్టంగా అనువాదాలు చేసేవారు అవసరమనీ ఆయనఅన్నారు.

—

గోరా ఒకవ్యక్తికాదు: ఒక ఉద్యమం

షష్టిపూర్తుత్సవంలో ప్రశంసలు

విజయవాడ, జూన్ 19

శ్రీ గోరా ఒకవ్యక్తి కాదు. ఒక ఉద్యమం అయన త్యాగనిరతి, నిస్వార్థ సేవ యువతరమునకు మార్గదర్శకములు. ఆయన ఆశయా దర్శములు విరివిగా వ్యాప్తి చెందింప చేయుటకు ఆయన సాహిత్య వాడవాడలా ప్రచారం కానాలి. అంగుళగుకాను కార్యకర్తలు చురుకుగా నిత్యసూత్రికు పూనుకొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలి! అని నిన్న సాయంత్రం విజయ ట్యుటోరియల్ కాలేజీ ఆవరణలో జరిగిన శ్రీ గోరా షష్టిపూర్తి సన్మాన సంఘ సమావేశంలో పలువురు వక్తలు ఉద్ఘాటించారు.

సభాధ్యక్షులు శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ కేంద్ర సంఘమునకు ప్రతిజిల్లాలోనూ శాఖలను ఏర్పరచి నిధివసూళ్ళను చురుకుగా కొనసాగించవలెనని సూచించారు. తాము తమ కర్నూలుజిల్లాలో ఒక వెయ్యి నూటపదవోర్లు వసూలుచేసి ఇచ్చెదమని ప్రకటించారు.

—

దక్షిణ వియత్‌నామ్‌లో బౌద్ధుల దస్థితి

సమస్యాధ్యాన్ని వినియోగించుమనిప్రసిడెంట్ కెన్నెడీకి విజ్ఞప్తి

కొలంబో, జూన్ 19

దక్షిణ వియత్‌నామ్‌లో ఏర్పడిన మతక్లిష్టతల నశింపజేయడానికి సమస్యాధ్యాన్ని వినియోగించవలసిందిగా ప్రసిడెంట్ కెన్నెడీని సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే కోరింది.

శ్రీమతి బండారునాయకే వ్రాసిన లేఖ వాషింగ్టన్‌లోని సిలోన్ రాయబారి ప్రసిడెంట్ కెన్నెడీకి అందజేస్తారు. సమితిలోగల ఆసియా ఇంచుమించు అన్ని దేశాలకు శ్రీమతి బండారునాయకే ఇంతకుక్రితం విజ్ఞప్తిచేస్తూ దక్షిణ వియత్‌నామ్ బౌద్ధులపట్ల బాధలు తగ్గించడానికి తోడ్పడమని కోరారు.

సమితిలోని సిలోన్ ప్రతినిధితోబండర్నాయకుగా ఉభయ పక్షములకిలిశారు

కల్వకుర్తి నియోజక వర్గంలో అభ్యర్థుల హడావుడి

కల్వకుర్తి, జూన్ 19

(గోలకొండ పత్రిక విలేఖరి)

కల్వకుర్తి నియోజక వర్గము శ్రీమతి శాంతాబాయి రిజర్వ ఫలితంగా సర్వత్ర ప్రముఖుడగు యల్. వెంకటరెడ్డి ఎన్నిక చెల్లనేరదని కోర్టులోతీర్పురావటమువల్ల ఈ నియోజక వర్గంలో తిరిగి ఎన్నికల హడావుడి ప్రారంభమై అభ్యర్థుల పేర్లు వినవచ్చుచున్నవి. కొందరు ప్రముఖులు కాంగ్రెసు టికెట్టుపై రాయబారాలు సాగించుచున్నట్లు తెలిసినది. ఏదురుఎంత ప్రయత్నించినా కాంగ్రెసుటికెట్టు శ్రీమతి శాంతాబాయికే లభించగలదని డి.సి.సి వర్గాలద్వారా తెలుస్తున్నది. శాంతాబాయి వ్యతిరేకశక్తులు కొన్ని కె. అచ్యుతారెడ్డి ప్రయత్నించుచున్నట్లు వదంతులు బయలేరినవి. కాంగ్రెసు వ్యతిరేకంగా స్వతంత్రులు చాలామంది పేర్లు కూడావినవచ్చుచున్నవి. కల్వకుర్తి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ గోపాల్ రెడ్డి, అయ్యపు రెడ్డి, నరసి హుదాసు వకీలు, కల్వకుర్తి హరిజన హాస్టల్ అధ్యక్షులు శ్రీ సురభిశర్మ; కమ్యూనిస్టుపార్టి నుండి, శ్రీ మణిపాల్ రెడ్డి పేర్లు వినవస్తున్నవి.

కవయిత్రి జి. యస్. దేవికి సన్మానం

మహబూబ్‌నగర్ స్థానిక హిందీ భవనములో యస్. యస్. ఆర్. గ్రంథాలయ పక్షాన శ్రీమతి జి. యస్. దేవికి ఈనెల 16వ తేదిన సన్మానము జరిగింది- ఈ సమావేశానికి స్థానిక తెలుగు పండితులు శ్రీ జయతీర్థాచార్యులు అధ్యక్షత వహించారు. శ్రీ పరిపూర్ణానందరామ శర్మ పరిచయం చేశారు, తర్వాత కవయిత్రి శ్రీమతి జి. యస్. దేవి (కృపానంద భారతి) రాసుకచదివిన పసంతాప్యుదయము శృంగారభంగము, గీతాంజలి అనుకావ్యములను మధురమైన కంఠస్వరంతో పద్యముల వినిపించారు. కావ్యపఠనానంతరము కవయిత్రిగారికి గ్రంథాలయ పక్షమున పదిరూపాయలు సమర్పించబడినవి. యల్. శ్రీనివాసరావు కృతజ్ఞతాపూర్వకము సమావేశము ముగిసింది.

—

రాంజీరావు, రత్నమాంబల మృతికి సంతాపం

పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య ప్రకటన

హైద్రాబాదు, జూన్ 19

ఆజన్మ బ్రహ్మచారి ప్రముఖ సంఘ సంస్కర్త, హరిజనోద్యమ కార్యదర్శి అగు శ్రీ వేమూరి రాంజీరావు మృతిపట్ల సంతాపం వెల్లడిస్తూ నేడు పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, కేంద్ర సమాచారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి.ఎస్. మూర్తి ప్రకటనలు చేశారు.

శ్రీ రాంజీరావు 1920వ సంవత్సరమే హరిజనోద్ధరణకు పూనుకొని దానిని ఒక ఉద్యమముగా చిత్తశుద్ధితో కొనసాగించిన వ్యక్తి. అవిభక్త మద్రాసు రాష్ట్రంలో కొంతకాలము ఎగువ సభ సభ్యులుగా ఉన్నారు. బందరులో ఒక ఉన్నత పాఠశాల నెలకొల్పారు. వీరు బందరులోనే ఈ నెల 17న చనిపోయారు.

ప్రఖ్యాత సంఘసేవకురాలు శ్రీమతి రత్నమాంబ మరణంపట్ల కూడా శ్రీ బ్రహ్మయ్య నేడు విచారం ప్రకటించారు. ఆమె కొంతకాలం అఖిలభారత మహిళా విభాగపు ఆర్గనైజరుగా కూడా ఉన్నారు



ఫుల్ బ్రయిట్ కార్యక్రమం కొనసాగింపు ఒప్పందం

న్యూఢిల్లీ జూన్ 19

అమెరికా, భారత దేశాల మధ్య విద్య సాంస్కృతిక వినిమయ వ్యవహారాల ఫుల్ బ్రయిట్ కార్యక్రమం కొనసాగింపునకు గాను ఒక ఒప్పందం మీద నేడు సంతకాలు జరిగాయి. భారత విదేశాంగ శాఖ కార్యదర్శి ఎం. జె. దేశాయి, అమెరికా రాయబారి గాల్‌బ్రైత్ సంతకాలు చేశారు.

ఫుల్ బ్రయిట్ ఫౌండేషన్ కార్యక్రమాలకుగాను వి. ఎల్. 480 నిధుల నుండి లభిస్తుంది. వైద్యశాస్త్రబోర్డులోని ఐదుగురిని భారత ప్రభుత్వం నియమిస్తుంది. అమెరికా రాయబారి నియమిస్తారు.

టైరస్ వాతావరణ ఉపగ్రహ ప్రయోగం

కేప్ కానవరాల్, జూన్ 19

తుఫాన్‌లు, వాయుగుండాల హెచ్చరికలు తీసివంపి ముందుగా హెచ్చరిక చేయగల టైరస్ వాతావరణ ఉపగ్రహాన్ని నేడు అమెరికా మూడు అడుగుల రాకెట్ ద్వారా అంతరిక్షములోకి పంపింది. ఈ ఉపగ్రహములో అత్యధికశక్తిమంతమైన కెమెరాలుంచారు-

ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా వాతావరణపరిస్థితులు ముందుగా కనుగొనడానికి ఈ ఉపగ్రహం పనికి వస్తుంది.

FROEBEL'S KINDERGARTEN
(Chapel Road, adjacent to the State Bank of Hyderabad)
HYDERABAD-AP.

"The child is a child of nature, a human child and a child of God"

Though we do not have any right to force you to admit your children in our Kindergarten, we have atleast the liberty to suggest you to see [in the interest of your children] the Kindergarten we have established to fulfil an ardent need of the hour in so be-fitting a manner.
With more than a decade's experience to our credit [in the field of education] we have, in our own humble way endeavoured to execute, in the larger interests of the ever-growing human species, the "Play-way in Education" after Froebel.
The Kindergarten established by us is well-equipped with the required material and experienced and trained Lady teachers.
We hope, our patrons, will as usual, co-operate with us in making this institution an ideal institution of its kind in Andhra Pradesh. Please admit children of the age group of 2½ to 5 years. Number of seats limited. Fees is very moderate.
Further details may please be had either personally from any of our offices or on Phone 34936.
Run and managed by
People's Tutoriel College
(The Torch-Bearers in the field of Tutorial Education)
Gunfoundry Road, Hyderabad.

రేపే ఉ॥ 11-0 గొప్ప విడుదల
దేశభక్తియుతమైన అజాద్ ఆర్మీ కథలే. అయినా అవసరానికి అనుగుణమైన మిస్కులు అరుదు.
హృద్యమైన సంగీతంతో తన్మయత్వజేసు కుటుంబ గాథా చిత్రం.
శ్రీ రాజ రాజేశ్వరి ఫిలిం కంపెనీ వారి:
ఆప్తమిత్రులు

వా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, రేలంగి, నిరిజ, సెల్యాలిజేని, కన్నాంబ, రెడ్డిమాస్టరు.
దర్శకత్వం: కె. వి. నాగభూషణం.
సంగీత: ఘంటసాల.
కమల్ అలంకార్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
రెండు థియేటర్లలో శని, ఆది 4 ఆటలు:
ఉ॥ 11.00, 2.30, 6.00, 9.30.
మరియు సూర్యటాకీస్- వరంగల్.
—ఇండియా పిక్చర్స్.

నేడే గొప్ప ప్రారంభం
ఆటలు: 2-30, 6-15, 9-30.
కె. ఆర్. ఎస్ ఉత్తమ సాంఘిక చిత్రం
మొగలే-ఆజం
(మధుర మధువులతో నిండిన ప్రేమ)
వా॥ దిలీప్ కుమార్, మధుబాల, పృథ్వీరాజ్.
అంజలి- (అల్లా ఉద్దీన్) సికింద్రాబాద్

Edited printed and published by N. Narothama Reddy M.A., for the Golkonda publication Ltd. at Golkonda Printing press, Hyderabad- (A.P.)